# మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.manananationalistvoice.com epaper.manananationalistvoice.com

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 125 | 01 బుధవారం, ఏప్రిల్ 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం







## శ్రీశైలంలో అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి

### నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఎపి ప్రభుత్వం

### మండిపడ్డ మంత్రి జూపల్లి కృష్ణారావు



**హైదరాబాద్,మార్చి31నేషనలిస్ట్ వాయిస్**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం నుంచి అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తోందంటూ మంత్రి జూపల్లి కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో వేసవి నీటికి కటకట ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో పవర్ జెనరేషన్ చేయొద్దని నిబంధన ఉందని.. ట్రయిల్స్ చేయొద్దని జీవో కూడా ఉందని అన్నారు. తాగునీటి కోసం మాత్రమే వినియోగించాలని సమైక్య రాష్ట్రంలో ఇచ్చిన జీవో స్పష్టంగా ఉందని మంత్రి జూపల్లి అన్నారు. తెలంగాణ హైకోర్టులో గతంలో పిల్ ఫైల్ కూడా చేశామని..జస్టిస్ పినాకి గోష్ ఇచ్చిన తీర్పు కూడా ఉందని అన్నారు. కరెంటు ఉత్పత్తి చెయ్యడానికి వీలు లేదని అన్నారు. దొంగతనంగా కరెంటు తీసుకోవాల్సిన ఖర్మ ఏపీకి ఎందుకని అన్నారు మంత్రి జూపల్లి. ధర్నా చేస్తామని చెప్పడంతో ఏపీ ప్రభుత్వం పంపింగ్ ఉపసంహరణ చేసుకుందని అన్నారు. పాలమూరు రైతాంగం, ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని స్పష్టం చేశారు.

## కేరళలో రాహుల్ ఉధృత ప్రచారం

### ఎల్‌డిఎఫ్‌తో బిజెపి కుమ్మక్కు

### అందుకే శబరిమల ఘటనపై మాట్లాడడం లేదు

### మరోమారు విమర్శలు గుప్పించిన కాంగ్రెస్ నేత



**తిరువనంతపురం,మార్చి31నేషనలిస్ట్ వాయిస్**

కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో రాహుల్ ప్రచారం ఉధృతం చేశారు. వరుసగా రెండోరోజు ఆయన వివిధ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. అయితే అధికార అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్, బీజేపీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. సిద్ధాంతాలకు వ్యతిరేకంగా బీజేపీతో ఎల్డీఎఫ్ జత కట్టిందని ఆరోపించారు. అందువల్లే ఈ ఎన్నికల్లో ఎల్డీఎఫ్ గెలవాలని మోదీ కోరుకుంటున్నారని అన్నారు. బీజేపీతో కూడిన ఎల్డీఎఫ్‌కు, కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్‌కు మధ్యే ఎన్నికల పోరాటం జరుగుతోందన్నారు. కన్నూరులో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ మాట్లాడారు. స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేస్తున్న సీపీఎం మాజీ నేతలు వి.కున్హికృష్ణన్, టీవీ గోవిందన్‌లు కూడా రాహుల్ ప్రసంగించిన వేదికపై పాల్గొన్నారు. ఈ ఎన్నికలు రెండు సిద్ధాంతాలకు మధ్య జరుగుతున్న పోరని, తొలిసారి బీజేపీ-లెఫ్ట్ ఫ్రంట్ చేతులు కలపడం అంతా చూస్తున్నామని రాహుల్ అన్నారు.

## నేడు పార్లమెంట్ ముందుకు అమరావతి బిల్లు

### ఇక శాశ్వత రాజధానిగా అమరావతి

### ఇది తెలుగువారికి ఎంతో గర్వకారణం

### టిడిపి ఎంపిలు కృష్ణదేవరాయలు, కలిశెట్టి

**న్యూఢిల్లీ,మార్చి31(ఆర్ఎన్ఎ):**

రాష్ట్ర ప్రజలకు శాశ్వత రాజధానిగా అమరావతి ఉంటుందని లోక్‌సభలో టీడీపీ ఫ్లోర్ లీడర్ లావు శ్రీకృష్ణదేవరాయలు వెల్లడించారు. అమరావతి తీర్మానం లోక్‌సభ ఆమోదం తరవాత ఇక ప్రజల రాజధానిగా అమరావతి వెలుగొందుతుందని అన్నారు.

మిగతా 2 లో

## ట్యాంక్ బండ్ శివకు 5లక్షల ఆర్థిక సాయం అందచేసిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,మార్చి31నేషనలిస్ట్ వాయిస్**

ట్యాంక్ బండ్ శివకు ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాయం అందించారు. కుటుంబానికి రూ.5 లక్షలు ఆర్థికసాయంతో పాటు అతని కుమారుడు వేణుమాధవ్ కు హోం గార్డు ఉద్యోగ నియామకపత్రం అందజేసారు. ట్యాంక్ బండ్ పై ఎంతో మంది ప్రాణాలను కాపాడిన శివ గురించి ఇటీవల ముఖ్యమంత్రి దృష్టికి చేరింది. ట్యాంక్ బండ్ శివ దీన పరిస్థితిని అర్థం చేసుకున్న సిఎం అతడిని ఆదుకోవడానికి నిర్ణయించారు.ఉపాధి లేక కుటుంబ పోషణ భారమై ఇబ్బందులు పడుతున్న ట్యాంక్ బండ్ శివకు ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించారు. ట్యాంక్ బండ్ శివకు అవసరమైన సాయం అందించాలని కొద్ది రోజుల క్రితం అధికారులను ఆదేశించారు. ఉపాధి కోసం ట్యాంక్ బండ్ సమీపంలో ఒక స్విమ్మింగ్ పూల్ నిర్మించి ఇవ్వాలని ట్యాంక్ బండ్ శివ కోరారున ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను సిఎం ఆదేశించారు. శివ కుటుంబానికి డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎం చేతులమీదుగా సాయం అందుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన ట్యాంక్ బండ్ శివ, కుటుంబసభ్యులు.



## ఒంటిమిట్టలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

### నేటి కళ్యాణోత్సవానికి సిఎం చంద్రబాబు దంపతుల రాక

**ఒంటిమిట్ట,మార్చి31నేషనలిస్ట్ వాయిస్**



ఒంటిమిట్టలోని ప్రసిద్ధ కోదండరామ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.ఇందులో భాగంగా ఏప్రిల్ 1 బుధవారం రాత్రి ఒంటిమిట్ట సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ మహోత్సవానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులు హాజరవుతారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సీఎం దంపతులు సమర్పించనున్నారు. కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణం, పురవీధులు రంగురంగుల దీపాలు, ప్రకాశవంతమైన ప్రదర్శన బోర్డులతో అలంకరించారు.

## పసుపు రైతులకు ప్రభుత్వం భరోసా

### తడిసిన పసుపు కొనుగోళ్లకు నిర్ణయం

### మార్కెట్‌యార్డు అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం

**హైదరాబాద్,మార్చి31నేషనలిస్ట్ వాయిస్**

పసుపు రైతులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తేమ కలిగిన పసుపును కోతలు లేకుండా కొనుగోలు చేస్తామన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు. రైతులను ఇబ్బంది పెడితే మార్కెట్ అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిజామాబాద్ మార్కెట్‌కు పసుపు భారీగా వస్తోంది. 1,500 టార్పాలిన్ల పంపిణీ కోసం బిడ్డింగ్ పూర్తి చేశాం. పసుపు కొనుగోళ్లు వేగంగా చేపట్టాలని అధికారులను ఆదేశించాం.

మిగతా 2 లో



## మూసీపై ఆన్‌లైన్లో ప్రజాభిప్రాయ సేకరణ

### నిర్వాసితులు, డిఫెన్స్ భూములపై సంప్రదింపులు

### విలువైన సూచనలు చేసిన వారితో సబ్ కమిటీ భేటీ

### 24 గంటలూ అందుబాటులో కేబినెట్ సబ్ కమిటీ

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి



**హైదరాబాద్,మార్చి31నేషనలిస్ట్ వాయిస్**

మూసీ పునరుజ్జీవ పనులను ప్రజాస్వామ్యయుతంగా చేపడుతున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. మూసీపై ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ సమావేశం సోమవారం సచివాలయంలో జరిగింది. మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.మార్చి 31 నుంచి ఏప్రిల్ 15 వరకు ఆన్ లైన్ లో మెయిల్ ఐడీ ద్వారా మూసీ పునరుజ్జీవంపై ప్రజల అభిప్రాయాలు స్వీకరిస్తామని తెలిపారు. ఆన్ లైన్ లో వచ్చిన విలువైన సలహాలు, సూచనలను అన్నింటినీ అధికారులతో కలిసి విశ్లేషణ చేస్తామని చెప్పారు. అభిప్రాయాలు వెల్లడించిన వారితో నేరుగా దశలవారీగా సబ్ కమిటీ సభ్యులు సం ప్రదింపులు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు.



## అసోంలో మహిళలకు మూడువేల తాయిలం

### 31 హామీలతో బిజెపి మేనిఫెస్టో విడుదల

**గౌహతి,మార్చి31నేషనలిస్ట్ వాయిస్**

త్వరలో ఎన్నికలు జరగనున్న అస్సాంలో మంగళవారం బిజెపి సంకల్ప పాత్ర పేరుతో 31 హామీలతో మేనిఫెస్టోను విడుదల చేసింది. ఈ హామీల్లో కీలకంగా ఉమ్మడి పౌరస్మృతి (యుసిసి), మహిళలకు అరుణోదరు పథకం కింద నెలకు మూడువేల రూపాయల్ని నేరుగా తమ బ్యాంకు అకౌంట్లలో జమ చేయడం వంటివి ఉన్నాయి. మేనిఫెస్టో విడుదల సందర్భంగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ మాట్లాడుతూ.. 'అస్సాంని ప్రకాశవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దడమే బిజెపి లక్ష్యంగా పెట్టుకుంది' అని ఆయన అన్నారు. ఉత్తరాఖండ్, గుజరాత్ రాష్ట్రాల మాదిరిగానే అస్సాంలో కూడా యుసిసిని అమలు చేయడమే బిజెపి అజెండా అన్నారు. అలాగే లవ్ జీహాద్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటాం అని ఆయన అన్నారు.యుసిసిని రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల పరిధిలోకి వచ్చే ప్రాంతాల నుంచి మినహాయిస్తామని, గిరిజన వర్గాల్లో దీని అమలు చేయమని ఆయన అన్నారు.

## బెంగాలీలను బిజెపి అవమానం చేస్తోంది

### నా ముఖం చూసి మాత్రమే ఓటేయండి

### సెంటిమెంట్ మాటలతో మమత ప్రచారం



**కోల్‌కతా,మార్చి31(ఆర్ఎన్ఎ):**



భారతీయ జనతా పార్టీ పై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ నిప్పులు చెరిగారు. బీజేపీని 'అనాగరిక' పార్టీగా అభివర్ణించారు. దేశంలోని బెంగాలీ మాట్లాడే వలస కార్మికులను టార్గెట్ చేస్తున్నారని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో వారిని వేధింపులు, అవమానాలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. బాంకురాలో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మమతా బెనర్జీ ప్రసంగించారు. టీఎంసీ అభ్యర్థులు ఎవరనేది కాకుండా తన నాయకత్వాన్ని మాత్రమే చూడాలని ఈ సందర్భంగా ఓటర్లను మమతాబెనర్జీ కోరారు. 294 నియోజకవర్గాల్లోనే తననే అభ్యర్థిగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఓటర్ల జాబితాలో అవకతలను ప్రధానంగా ఆమె తన ప్రసంగంలో ప్రస్తావిస్తూ, ఒకేరోజు 30,000 అప్లికేషన్లు దాఖలైనట్టు పార్టీ నేత అభిషేక్ బెనర్జీ వద్ద సమాచారం ఉందని తెలిపారు.

# ఉచిత బస్సు పథకం మహిళలకు ఆర్థిక,సామాజిక భద్రతకు భరోసా

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు/నల్గొండ మార్చి 31**

ఉచిత బస్సు పథకం మహిళల ఆర్థిక,సామాజిక భద్రతకు,స్వావలంబనకు భరోసా,బలమైన అడుగు అని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.మంగళవారం నల్గొండ ఆర్టీసీ బస్టాండ్ లో మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సులో పదివేల కోట్ల ఆదా చేసిన సందర్భంగా ప్రయాణించిన మహిళలకు నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జిల్లాలో మహిళల కు అమలు చేస్తున్న ఉచిత బస్సు పథకం వల్ల భారీ స్థాయిలో ఆర్థిక ఆదా జరిగిందని తెలిపారు.2023 డిసెంబర్లో ప్రారంభమైన ఈ పథకం ద్వారా 290 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని,మహిళలు, విద్యార్థులు కలిసి సుమారు రూ 10 వేల కోట్ల మేర ఆదా చేసుకున్నారని తెలిపారు. జిల్లా స్థాయిలోనే సుమారు రూ.340 కోట్ల వరకు ఆదా జరగడం విశేషమని అన్నారు.ఈ పథకం వల్ల మహిళలు తమ రోజువారీ ప్రయాణ ఖర్చులను ఆదా చేసుకుని ఆ డబ్బును కుటుంబ అవసరాలు, విద్య, ఆరోగ్యంపై వినియోగిస్తున్నారని కలెక్టర్ వివరించారు.ఉచిత బస్సు సదుపాయం మహిళల ఆర్థిక భద్రతకు పునాది వేస్తోందని చెప్పారు.ప్రభుత్వం మహిళల అభివృద్ధి కి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని,బ్యాంకు రుణాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని అన్నారు.అదే విధంగా ఉల్లాస్ కార్యక్రమం ద్వారా మహిళలకు విద్యా శిక్షణ అందించి పరీక్షలు నిర్వహించామని,మహిళల్లో చదువు పట్ల చైతన్యం పెరుగుతుండటం ఆనందకరమని పేర్కొన్నారు.ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామని, మహిళా రైతులకు రైతు బీమా, పింఛన్లు వంటి ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. త్వరలో అమలు కానున్న ఇందిరమ్మ బీమా పథకాన్ని కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రేషన్ కార్డుల ద్వారా ప్రతి ఇంటికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. జిల్లా మంత్రి చొరవతో ప్రజాప్రతినిధులందరూ కలిసి జిల్లా అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు.మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు బస్సుల్లో ప్రయాణించి సుమారు రూ.10 వేల కోట్ల ఆదా సాధించారని చెప్పారు. ఈ పథకం వల్ల మహిళలు నెలకు సగటున రూ.5,000 వరకు ఆదా చేసుకుంటున్నారని






తెలిపారు.ఆర్టీసీ సదుపాయాల మెరుగుదల కోసం మంత్రి అవసరమైన ప్లాట్‌ఫామ్‌లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని వెల్లడించారు.అనంతరం మహాలక్ష్మి ఉచితబస్సులో ప్రతిరోజు ప్రయాణించే నలుగురు మహిళలను జిల్లా కలెక్టర్ సన్మానించారు.ఈ సందర్భంగా ప్రయాణికురాలు కల్పన మాట్లాడుతూ,ఉచిత బస్సు పథకం మహిళలకు ప్రభుత్వం ఇచ్చిన గొప్ప గౌరవమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఆసుపత్రులు, ఉద్యోగాలు, చిన్న వ్యాపారాల కోసం ప్రయాణించే మహిళలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉందని తెలిపారు.బస్సు చార్జీల ఆదా కుటుంబ అవసరాలకు ఉపయోగపడుతుందని,ఈ పథకం కుటుంబాభివృద్ధికి దోహదం చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ జాన్ రెడ్డి ,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి. జిల్లా మహిళా సంక్షేమ అధికారి కృష్ణవేణి ,సిడిపిఓ హరిత, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డిపో మేనేజర్ రమణ హుస్సేన్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు, ప్రయాణికులు పాల్గొన్నారు.

## "ఖమ్మం ప్రెస్ క్లబ్ పునఃప్రారంభానికి వేగం ఏసీపీ రమణమూర్తికి జర్నలిస్టుల వినతి"

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మార్చి 31**

ఖమ్మం: జర్నలిస్టుల ఐక్యతకు కొత్త దిశజర్నలిస్టుల ఐక్యత, వృత్తిపరమైన స్వాభిమానానికి ప్రతీకగా నిలిచే ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్ పునఃప్రారంభానికి చర్యలు వేగవంతమవుతున్నాయి. తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఐ ప్రభాకర్ నేతృత్వంలో, యూనియన్ ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్ కమిటీ ప్రతినిధులు మంగళవారం సాయంత్రం ఏసీపీ రమణమూర్తిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ప్రెస్ క్లబ్ జర్నలిస్టుల స్వరానికి వేదికప్రెస్ క్లబ్ కేవలం ఒక భవనం కాదని, అది జర్నలిస్టుల స్వరానికి వేదికగా, ప్రజాస్వామ్య విలువలకు బలమైన స్థంభంగా నిలుస్తుందని ప్రతినిధులు వివరించారు. వార్తా రంగ అభివృద్ధి, సమాచార మార్పిడి, వృత్తిపరమైన చర్చలు, యువ జర్నలిస్టులకు మార్గదర్శకత్వంఈ అన్ని అంశాలకు ప్రెస్ క్లబ్ కీలకమని పేర్కొన్నారు.తక్షణ చర్యల కోసం విజ్ఞప్తిఖమ్మం వంటి ముఖ్యమైన జిల్లాలో ప్రెస్ క్లబ్ లేకపోవడం జర్నలిస్టుల కార్యకలాపాలపై ప్రతికూల ప్రభావం చూపుతోందని తెలిపారు. వెంటనే పునఃప్రారంభం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ విషయంపై ఏసీపీ రమణమూర్తి సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకునే దిశగా ముందుకు సాగుతామని తెలిపారు.జర్నలిస్టుల సంకల్పానికి ఘన ప్రదర్శనఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ కార్యవర్గ సభ్యులు, ఖమ్మం జిల్లా ప్రెస్ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ప్రెస్ క్లబ్ పునరుద్ధరణకు తమ అంకితభావాన్ని స్పష్టంగా వెల్లడించారు.



# నానో ఎరువుల ద్వారా సుస్థిర వ్యవసాయం

సన్న రకం వరి ని పండించే విధంగా రైతులను ప్రోత్సహించాలి

పంట మార్పిడి పద్ధతిని రైతులకు వివరించాలి

రైతులు నకిలీ పత్తి విత్తనాలు కొని మోసపోవద్దు

నకిలీ విత్తనాలు అమ్మేవారిపై కేసు నమోదు చేయాలి

జిల్లా కలెక్టర్:బి.చంద్రశేఖర్

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు/నల్గొండ మార్చి 31**

నానో ఎరువుల ద్వారా సుస్థిర వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ వ్యవసాయ అధికారులకు సూచించారు.మంగళవారం ఆయన నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం,దుప్పలపల్లి రైతు వేదికలో వ్యవసాయ అధికారులను ఉద్దేశించి నానో ఎరువుల వినియోగం ద్వారా సుస్థిర వ్యయవసాయాన్ని ప్రోత్సహించడంపై నిర్వహించిన సాంకేతిక ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని,డ్రోన్ సాంకేతికత ద్వారా నానో యూరియాను సమర్థవంతంగా ఉపయోగించి పంట దిగుబడులను పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.2026 వానాకాల సాగుకు రైతులను ముందునుండే సన్నద్ధం చేయాలన్నారు.రైతులు సన్న రకం వరి పండించేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. వానకాలం సీజన్‌లో వ్యవసాయ యంత్రాల వినియోగాన్ని పెంచేందుకు ముందుగానే ప్రణాళిక రూపొందించాలని సూచించారు.పంట మార్పిడి పద్ధతులను రైతులకు వివరించి వేరుశనగ,పెసలు, మినుములు వంటి పంటలను ప్రోత్సహించాలని చెప్పారు.అదేవిధంగా రైతులను ఉద్యాన పంటల వైపు మళ్లించి స్వీట్ ఆరెంజ్, మలబార్ వంటి అధిక ఆదాయం ఇచ్చే పంటలను సాగు చేయించాలన్నారు . రైతులు పత్తి సాగుపై దృష్టి పెట్టేలా చూడాలని,నకిలీ పత్తి విత్తనాలు కొని మోసపోకుండా ఒరిజినల్ విత్తనాలు మాత్రమే







రైతులకు అందేలా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కేసులు నమోదు చేసి రైతులకు ఇబ్బందికలగకుండా చూడాలన్నారు.అలాగే జిల్లాకు కేటాయించిన సుమారు 10 వేల సాయిల్ హెల్త్ కార్డులు త్వరితగతిన రైతులకు అందజేయాలని, భూమి ఆరోగ్యాన్ని మెరుగుపరచే చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు సాంప్రదాయ పద్ధతులతో పాటు,ఆర్గానిక్ సాగు వైపు మళ్లి అధిక ఆదాయం పొందేలా వ్యవసాయ శాఖ అధికారులు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా ఉద్యాన శాఖ డిడి సుభాషిణి, తిప్పర్తి మండల ఏఈ ఓ సన్నీ రాజ్, వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు .


## న్యాయవృత్తికి వన్నె తెచ్చిన యెలిగి శంకర్

బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు.

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గల్లా సత్యనారాయణ

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మార్చి 31:**

న్యాయ వ్యవస్థలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ (డీడీపీ) యెలిగి శంకర్ సమాజానికి ఎనలేని సేవలు అందించారని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గల్లా సత్యనారాయణ లుకొనియాడారు. మంగళవారం ఖమ్మంలో ఘనంగా నిర్వహించిన శంకర్ పదవీ విరమణ మరియు ఆత్మీయ వీడ్కోలు సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి, శంకర్ దంపతులను ఘనంగా సన్మానించారు. అంకితభావానికి నిదర్శనంఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శంకర్ కేవలం ప్రభుత్వ అధికారిగా మాత్రమే కాకుండా, ఒక నిబద్ధత కలిగిన స్వయంసేవక్‌గా సమాజ హితం కోసం నిరంతరం కృషి చేశారని ప్రశంసించారు. అధికారిక బాధ్యతల నుంచి విరమణ.పొందుతున్నప్పటికీ, ఒక బాధ్యతాయుతమైన పౌరుడిగా ఆయన సామాజిక ప్రస్థానం నిరంతరం కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వృత్తి పట్ల ఆయన చూపిన అంకితభావం, క్రమశిక్షణ నేటి యువ న్యాయవాదులకు ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.యువతకు మార్గదర్శిన్యాయవాద వృత్తికి శంకర్ అపూర్వమైన గౌరవాన్ని తీసుకువచ్చారని, ఎంతోమంది యువకులను ఉత్తమ న్యాయవాదులుగా తీర్చిదిద్దడంలో ఆయన పాత్ర ప్రశంసనీయమని కోటేశ్వరరావు గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో రాజకీయంగా కూడా ఆయన మరింత చురుకైన పాత్ర పోషించి, యువతకు దిశానిర్దేశం చేయాలని కోరారు. శంకర్ దంపతులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో శేష జీవితాన్ని గడపాలని ఆయన మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బండారి నరేష్, మందా సరస్వతి, దొడ్డ అరుణ తదితరులు తో పాటు జిల్లాలోని పలువురు సీనియర్ న్యాయవాదులు, ఇతర రంగాల ప్రముఖులు పాల్గొని శంకర్ అందించిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు.



## పరాక్వాట్ విషంపై విజయం శ్రీరక్ష ఆరోగ్య యాత్రకు గర్వకారణం

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మార్చి**



శ్రీరక్ష ఆరోగ్య యాత్ర ద్వారా గ్రామాలలో పరాక్వాట్ విషం వల్ల జరుగుతున్న ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ, దానిపై నిషేధం విధించాలని నిరంతరం పోరాటం నిర్వహించాము. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరాక్వాట్ విషాన్ని నిషేధించడం మా ఉద్యమానికి ఒక గొప్ప విజయం.ఇది ప్రజల ఆరోగ్యం కోసం, రైతుల భద్రత కోసం సాధించిన విజయంగా భావిస్తున్నాము. ప్రజల ప్రాణాలు ముఖ్యమని నమ్మితే మార్పు సాధ్యమే" ఈ విజయంతో మరోసారి నిరూపితమైంది.శ్రీరక్ష ఆరోగ్య యాత్ర ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఇలాంటి ఉద్యమాలను ముందుకు తీసుకెళ్తూనే ఉంటుంది.

మొదటిపేజీ తరువాయి

## నేడు పార్లమెంట్ ముందుకు అమరావతి బిల్లు


సోమవారం న్యూఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. బుధవారం పార్లమెంట్‌లో అమరావతి చట్టబద్ధత కల్పించే బిల్లును ప్రవేశపెట్టనున్నారని తెలిపారు. ఈ బిల్లు ద్వారా రాజధాని రైతులకి మరింత భరోసా వస్తోందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రైతులు నమ్మకంతోనే.. రాజధానికి భూములు ఇచ్చారన్నారు. రాష్ట్రంలోని పరిస్థితులను కేంద్రం అర్థం చేసుకుందని చెప్పారు. గత జగన్ ప్రభుత్వం రాజధానిని అడ్డుకోవాలని చూసిందని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి రాజధానికి 30 వేల ఎకరాలని.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన మాట మార్చారని గుర్తు చేశారు. వైఎస్ జగన్ ఇప్పుడు అసెంబ్లీకి వచ్చినా? రాకున్నా రాష్ట్ర ప్రజలు పట్టించుకోరని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు పేర్కొన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలకు రాజధానిపై అసలు స్పష్టత లేదని విమర్శించారు. రాజధాని అమరావతికి తాము వ్యతిరేకం కాదని వైసీపీకి చెందిన సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పిన విషయాన్ని ఎంపీ లావు గుర్తు చేశారు. వైసీపీ నేతలు ఒక్కొక్కరు ఒక్కో విధంగా రాజధానిపై మాట్లాడుతున్నారని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు రైతులకు మాట ఇచ్చారని.. ఇప్పుడు దానిని నిలబెట్టుకున్నారని వివరించారు. ఏపీ పునర్విభజన చట్టంపై తాను పార్లమెంట్‌లో ఇప్పటి వరకు 20 సార్లకు పైగా మాట్లాడానని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు గుర్తు చేశారు. లోక్ సభకు రాజధాని అమరావతి బిల్లు రాబోతుందని.. ఇది ఒక ఆంధ్రుడిగా తనకు గర్వంగా ఉందని విజయనగరం ఎంపీ కె. అప్పలనాయుడు తెలిపారు. అమరావతి రాజధానిగా ఉండాలని 30 వేల ఎకరాల భూములను రైతులు ఇచ్చారని వివరించారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

- దళితమిత్ర యువజన సంఘం ఇంచార్జ్ శివగాళ్ల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు పానుగంటి ప్రవీణ్ ఆర్థిక సహాయం

**నేషనలిస్ట్ వాయిస్ చేవెళ్ల మార్చి 31**

చేవెళ్ల, మండలం అల్లవాడ గ్రామానికి చెందిన స్నేహితుడుఅకాల మరణం పొందిన చిరకాల స్నేహితుని కుటుంబానికి అండగా మేమున్నామంటూ ముందుకువచ్చి మైత్రి అన్న మాటకు సరైన నిర్వచనాన్ని అందించారు సాటి పూర్వ విద్యార్థి మిత్రులు. మానసిక ఒత్తిడితో ఇటీవల అల్లావాడ గ్రామానికి చెందిన శివగాళ్ల యాదయ్య ఆత్మహత్యకు పాల్పడి అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న 2011-12 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు తమవంతుగా మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించారు. రూ.12,500 సేకరించిన నగదును మంగళవారం మృతుని దశదినకర్మ రోజు మృతుని తల్లి నీలమ్మకు అందజేశారు.ఈ కార్యక్రమంలో దళితమిత్ర యువజన సంఘం గ్రామ ఇంచార్జ్ శివగాళ్ల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు పానుగంటి ప్రవీణ్ శివగాళ్ల యాదయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లవాడ గ్రామ 5వ వార్డ్ మెంబర్ శివగల్ల సత్యానందం పాల్గొన్నారు.



## బుల్కాపురంలో మల్లన్న జాతర శాంతియుతంగా జరిగినందుకు మల్లన్న భక్తులకు కృతజ్ఞతలు తెలిపిన

బుల్కాపురం గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన 5వ వార్డు కౌన్సిలర్ భానూరి కృష్ణ

**నేషనలిస్ట్ వాయిస్ , శంకర్ పల్లి; మార్చి**



శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని బుల్కాపురం శివారులో మూడు రోజులుగా జరిగిన మల్లన్న జాతర శాంతియుతంగా జరిగినందుకు బుల్కాపురం ఐదవ వార్డు కౌన్సిలర్ భానూరి కృష్ణ మల్లన్న భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లు జరగకుండా యువకులు, పెద్దలు సహకరించారని అభినందనలు తెలిపారు. కాగా మూడు రోజులపాటు శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణం, కామరాతి బీరప్ప స్వామి కళ్యాణం, కొండపోచమ్మ జాతరలు జరిగాయి.

మొదటిపేజీ తరువాయి

# పసుపు రైతులకు ప్రభుత్వం భరోసా

మేలు రకం పసుపు పంటకు ప్రభుత్వం ఖరారు చేసిన ధర చెల్లిస్తున్నాం. రైతులకు చెల్లింపులు సక్రమంగా జరగాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశాం అని తుమ్మల పేర్కొన్నారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు...ఈ మేరకు పసుపు రైతులకు ఊరటనిస్తూ కీలక ఆదేశాలు జారీ చేశారు. అకాల వర్షాలతో పసుపు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని చెప్పారు. తడిసిన పసుపును కోతలు లేకుండా కొనుగోలు చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. తేమ పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దని అధికారులను హెచ్చరించారు. మార్కెట్ యార్డు అధికారులు రైతులను ఇబ్బంది పెడితే.. కఠిన చర్యలు తీసుకుంటామంటూ మంత్రి తుమ్మల వార్నింగ్ ఇచ్చారు. . నిజామాబాద్ మార్కెట్‌కు భారీగా పసుపు వచ్చిందన్నారు. 4,500 కుప్పలు (27,400 బస్తాలు) యార్డుకు చేరిందన్నారు. 500 కుప్పలు బహిరంగ ప్రదేశాల్లో నిల్వ ఉందని చెప్పిన మంత్రి.. పసుపు రక్షణకు 1,500 టార్పాలిన్‌లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. గాలులు, వర్షాలతో 70 - 80 కుప్పలు తడిశాయన్నారు. దీని కారణంగా దాదాపు 40 మంది రైతులకు నష్టం వాటిల్లిందన్నారు. తడిసిన పసుపును పూర్తి తూకంతో కొనుగోలు చేయాలని మార్కెట్ యార్డ్ అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.

# యాసంగి ధాన్యం ప్రతి గింజ కొనుగోలు చేయాలి

## జిల్లా కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 31(నేషనలిస్ట్ వాయిస్):**

యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహిస్తూ రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలసి కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లు వ్యవసాయ సహకార డీఆర్‌డీఏ, తూనికలు–కొలతలు రవాణా మార్కెటింగ్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1,87,309 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా ఉన్నదని అందులో సన్న రకం 1,35,365 మెట్రిక్ టన్నులు, దొడ్డు రకం 51,944 మెట్రిక్ టన్నులు ఉన్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో 168 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అవసరాన్ని బట్టి అదనపు కేంద్రాలు కూడా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం ధాన్యాన్ని ఏ, బి గ్రేడ్‌లుగా విభజించి మద్దతు ధరలు నిర్ణయించినట్లు తెలిపారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2389, బి గ్రేడ్‌కు రూ. 2369 ధరలు నిర్ణయించగా సన్న రకం వడ్లకు అదనంగా రూ.500 బోనస్ ఇవ్వబడుతుందని వెల్లడించారు.ఈ సంవత్సరం ఉష్ణోగ్రతలు అధికంగా ఉండే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు హమాలీలు ఎండబారకుండా టెంట్లు షెడ్ నెట్‌లు చలువ పందిళ్లు ఏర్పాటు చేసి తగిన నీడ కల్పించాలని సూచించారు. తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల్లో రద్దీ నియంత్రణ కోసం క్రాప్ బుకింగ్ ఆధారంగా రైతులకు టోకెన్లు జారీ చేయాలని అవసరమైన ఏర్పాట్లపై చెక్‌లిస్ట్ జారీ చేసి దాని ప్రకారం చర్యలు తీసుకొని ధృవీకరణ నివేదికలు సమర్పించాలని సూచించారు.సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమంగా ధాన్యం రాకుండా జిల్లాలో చెక్‌పోస్టుల ద్వారా పటిష్ఠ నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు ఆన్‌లైన్ నమోదు చేసి రైస్ మిల్లులకు తరలించాలని రవాణాలో జాప్యం జరగకుండా మిల్లర్లు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ధాన్యం విక్రయాలపై రైతులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తే రైతులకు మెరుగైన ధర లభిస్తుందని




రైతులను సన్నద్ధం చేయాలని సూచించారు. తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సంబంధిత సెంటర్ ఇన్‌చార్జ్‌లు, మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ధాన్యం విక్రయానికి వచ్చినప్పుడు ఆధార్ కార్డు బ్యాంక్ వివరాలు పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్ వెంట తీసుకురావాలని సూచించారు. ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నెంబర్‌కు వచ్చే ఓటీపీ ద్వారా రిజిస్ట్రేషన్ జరుగుతుందని తెలిపారు. గన్నీ సంచులు సరిపడా నిల్వలో ఉంచి ఆన్‌లైన్ నమోదు చేసిన రైతులకు మాత్రమే ఇవ్వాలని వాటి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు మాయిశ్చర్ మీటర్లు సిద్ధంగా ఉంచాలని బ్యానర్ల ద్వారా మద్దతు ధరలు నాణ్యతా ప్రమాణాలు అధికారుల సంప్రదింపు వివరాలు స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. సన్న వడ్లు దొడ్డు వడ్లకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు సమయంలో ఐరిస్ స్కానర్ ద్వారా మాత్రమే ప్రక్రియ పూర్తి అవుతుందని డేటా ఎంట్రీ సమయంలో రైతు తప్పనిసరిగా హాజరుగా ఉండాలని తెలిపారు. తూకపు పరికరాలను తనిఖీ చేసి సీల్స్ వేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్ డి ఓ మధు, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ త్రినాధ్ బాబు, పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, వ్యవసాయ అధికారి బాబురావు, తూనికలు–కొలతల అధికారి మనోహర్, మార్కెటింగ్ అధికారి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పరీక్షలు

**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 31(నేషనలిస్ట్ వాయిస్):**

కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో మంగళవారం తెలంగాణ క్రీడా పాఠశాలలో నాలుగవ తరగతి ప్రవేశాల కోసం జిల్లా స్థాయి ఎంపిక పరీక్షలను నిర్వహించారు. ఈ ఎంపిక ప్రక్రియలో భాగంగా విద్యార్థులకు పలు శారీరక దృఢత్వం నైపుణ్యాల ఆధారిత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థులకు ఎత్తు, బరువు కొలతలతో పాటు 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 6 ఇంటూ10 మీటర్ల షటిల్ రన్, 800 మీటర్ల పరుగు పందెం, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ తదితర విభాగాలలో పరీక్షలు నిర్వహించారు.ఈ పరీక్షల్లో మొత్తం 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో ప్రతిభ కనబరిచిన మొదటి పది స్థానాల్లో నిలిచిన విద్యార్థిని విద్యార్థులను ఎంపిక చేసి మొత్తం 20 మందిని వచ్చే నెల సికింద్రాబాద్ హకీంపేటలో గల రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాలలో జరిగే తుది ఎంపికలకు పంపించనున్నట్లు జిల్లా క్రీడా శాఖ అధికారి పరందామరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.జి.ఎఫ్ నరేష్, కోచ్ మల్లికార్జున్, మంగీలాల్, స్టెల్లా, వేణుగోపాల్, యుగంధర్, సురేఖ తదితరులు పాల్గొన్నారు.






# విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

## -శుభ్రత వాతావరణం కనిపించాలి-పాఠశాలల తనిఖీల్లో కలెక్టర్ అంకిత్





**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 31(నేషనలిస్ట్ వాయిస్):**

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం సదుపాయాల విషయంలో నిర్లక్ష్యం సహించబోమని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. జూలూరుపాడు మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, జూనియర్ కళాశాల, అలాగే పడమటి నర్సాపురం గిరిజన బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా స్థాయి ఆహార నాణ్యత తాగునీటి సదుపాయాలు మౌలిక వసతులు పరిపాలనా వ్యవస్థపై సమగ్రంగా పరిశీలించారు.

మొదటగా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం జూనియర్ కళాశాలను సందర్శించిన కలెక్టర్ ఎనిమిదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారికి ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థులు తీసుకుంటున్న టిఫిన్, భోజన నాణ్యతపై ఆరా తీశారు. మెనూ ప్రకారం ఆహారం అందుతున్నదా అనే విషయాన్ని నిర్ధారించుకున్నారు. విద్యార్థులతో ఇంగ్లీష్ పాఠ్యపుస్తకాన్ని చదివించి వారి పఠన సామర్థ్యాన్ని పరీక్షించారు. సిలబస్ పూర్తిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్ కిచెన్‌ను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం ఆహారం అందించకపోవడంపై అసహనం వ్యక్తం చేస్తూ బీట్‌రూట్ వంటి కూరగాయలు అందించకపోవడంపై సిబ్బందిని ప్రశ్నించారు. విద్యార్థులకు తప్పనిసరిగా నాణ్యమైన తాజా కూరగాయలతో ఆహారం అందించాలని ఆదేశించారు. విద్యార్థులు చేతులు శుభ్రపరచుకునే ప్రదేశంలో ట్యాపులు లేకపోవడం మరమ్మతులు చేపట్టకపోవడంపై వివరణ కోరారు. పాఠశాలలో గ్యాస్ సదుపాయం సిలిండర్ల లభ్యత వంట సిబ్బంది సంఖ్య నెలవారీ వ్యయాలపై వివరాలు తెలుసుకున్నారు. పనిచేయకుండా ఉన్న ఆర్.ఓ ప్లాంట్‌పై అసంతృప్తి వ్యక్తం చేస్తూ తక్కువ వ్యయంతో మరమ్మతులు చేయవచ్చని ఉన్నప్పటికీ బయట నుంచి నీటి సరఫరా కొనసాగించడం ఎందుకని ప్రశ్నించారు. అనవసర ఖర్చులను తగ్గించి నిర్వహణ నిధులను విద్యార్థుల సౌకర్యాల కోసం వినియోగించాలని సూచిస్తూ ఒక వారం రోజుల్లో ఆర్.ఓ ప్లాంట్‌ను మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలలో సరుకుల సరఫరా విధానం ఏఎన్ఎం అందుబాటు రాత్రి డ్యూటీ సిబ్బంది వివరాలు డ్యూటీ షెడ్యూల్ విద్యార్థుల టైమ్ టేబుల్‌ను పరిశీలించారు. ప్రధానోపాధ్యాయురాలు పద్మజ పాఠశాలలో 166 మంది విద్యార్థులు, జూనియర్ కళాశాలలో 92 మంది విద్యార్థులు ఉన్నట్లు వివరించారు. అనంతరం పడమటి నర్సాపురం గిరిజన బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ తరగతి గదులను పరిశీలించి ఏడవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు ఆహార నాణ్యతపై ఆరా తీశారు. పాఠశాలలో మొత్తం 450 మంది విద్యార్థులు ఉన్నట్లు ప్రధానోపాధ్యాయులు సుభద్ర తెలిపారు.భోజనశాల కిచెన్ షెడ్‌ను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న ఆహారాన్ని రుచి చూసి నాణ్యతను పరీక్షించారు. స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన కూరగాయలను పరిశీలించిన సమయంలో దుర్వాసన రావడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కుళ్లిన కూరగాయలను వెంటనే తొలగించాలని ఆదేశిస్తూ భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. వంటకు నాణ్యమైన తాజా కూరగాయలనే వినియోగించాలని స్పష్టం చేశారు. స్టోర్ రూమ్‌లో నిల్వ ఉన్న బియ్యం తదితర సరుకులను పరిశీలించి వాటి నాణ్యతపై విచారణ చేశారు. ఆర్.ఓ ప్లాంట్‌ను పరిశీలించి తాగునీటి సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ స్టాక్ రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. విద్యార్థులకు యూనిఫార్ములు, నైట్ డ్రెస్సులు, స్పోర్ట్స్ డ్రెస్సులు సమయానికి అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన బయోమెట్రిక్ యంత్రాలు పనిచేయకపోవడంపై అసహనం వ్యక్తం చేసిన కలెక్టర్ అవి వినియోగంలో లేకపోతే ఎందుకు ఉంచారో ప్రశ్నించారు. కేవలం అలంకారంగా ఉంచడానికేనా అని ఆగ్రహం వ్యక్తం చేస్తూ వాటిని వెంటనే మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని లేదా అవసరం లేకపోతే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన పోషకాహారం తప్పనిసరిగా అందించాలని పాఠశాలల్లో శుభ్రమైన త్రాగునీరు పరిశుభ్రతపై ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చెయ్యరాదు అన్నారు. పనిచేయని ఆర్.ఓ ప్లాంట్లు, బయోమెట్రిక్ యంత్రాలను అలాగే ఉంచడం సరైంది కాదని ఇవి అలంకారానికి కాదని వెంటనే మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలి లేదా తొలగించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం విద్యా నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట తాసిల్దార్ శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బకాయిలు ఇప్పించండి

## కలెక్టర్ కు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యుల విజ్ఞప్తి

**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 31(నేషనలిస్ట్ వాయిస్):**

గత పది సంవత్సరాల నుండి రైస్ మిల్లులకు రావలసిన బకాయిలు రావడంలేదని ఈ బకాయిలను వెంటనే ఇప్పించే విధంగా చూడాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రాన్ని అందించారు. వర్కింగ్ ట్రాన్స్పోర్ట్ గౌడను డ్రైవేజ్ చార్జీలు కూడా ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు వచ్చే రబి ధాన్యం రా రైస్కు నూక శాతం ఎక్కువ ఉండటం వలన పనికిరావు అన్నారు. అందువలన మిల్లింగ్ చేయటానికి తీసుకొనుటలేదని పేర్కొన్నారు. ఈ ఖరీఫ్ సీజన్ కు ఇచ్చిన ధాన్యంనకు బియ్యం డెలివరీ చేయుటకు 50 శాతం ఎలాట్మెంట్ ఉందని మిగిలిన ధాన్యమునకు బియ్యం డెలివరీకి అలాట్మెంట్ లేదని కనుక మిల్లు నందు దిగుమతి చేయుటకు ఖాళీ స్థలాలు కూడా లేవన్నారు. ఈ ధాన్యము పూర్తిగా ఆరు బయట ఉందని బియ్యం డెలివరీ ఎలాట్మెంట్ ఇవ్వాల్సి ఉంది కనుక ఈ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ సభ్యులు కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు.




# మెదక్‌లో తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ జిల్లా స్థాయి సెలక్షన్స్

**మెదక్, మార్చి 31 (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి):**



తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశాల కోసం జిల్లా స్థాయి ఎంపికలు మంగళవారం మెదక్ జిల్లా కేంద్రంలోని అవుట్‌డోర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు.ఈ ఎంపికలకు జిల్లాలోని వివిధ మండలాల నుంచి మొత్తం 31 మంది విద్యార్థులు, విద్యార్థినీలు హాజరై తమ ప్రతిభను ప్రదర్శించారు.జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి రమేష్ గంగాల ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు ఎంపిక కార్యక్రమం ప్రారంభమైంది. మూడో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈ సెలక్షన్స్ నిర్వహించగా, వారి శారీరక సామర్థ్యం, క్రీడా నైపుణ్యాలను పరీక్షించేలా వివిధ పరీక్షలను నిర్వహించారు.ఎత్తు, బరువు, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, వర్టికల్ జంప్, మెడిసిన్ బాల్ త్రో, షటిల్ రన్, 800 మీటర్ల పరుగు వంటి అంశాల్లో విద్యార్థులను పరీక్షించి, వారు ప్రదర్శించిన ప్రతిభ ఆధారంగా మార్కులు కేటాయించారు. అనంతరం విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి, జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులు ఏప్రిల్ 27 నుండి హకీంపేట క్రీడా ప్రాంగణంలో జరిగే రాష్ట్ర స్థాయి ఎంపికల్లో పాల్గొనవలసి ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ ఎంపిక కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్ రావు, మాధవ రెడ్డి, మధుసూదన్, శ్యాం, దేవేందర్ రెడ్డి, రవి, ప్రదీప్ రెడ్డి, సత్యం, దాసరి మధు, శంకర్, శిల్ప తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ మండలంలో అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు

**తూప్రాన్, మార్చి 31 (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి):**

మెదక్ జిల్లా తూప్రాన్ మండలం గౌడిగూడెం గ్రామంలో అక్రమ ఇసుక రవాణా కేసులో మరోసారి అరెస్టు జరిగిన ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. గౌడిగూడెం గ్రామానికి చెందిన విష్ణువర్ధన్ రెడ్డిని పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు.పోలీసుల వివరాల ప్రకారం, విష్ణువర్ధన్ రెడ్డి గతంలో కూడా ఇసుక అక్రమ రవాణా కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. తాజాగా మరోసారి ఇసుక అక్రమ రవాణాలో పాల్గొన్నట్లు గుర్తించిన పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకుని, రిమాండ్ నిమిత్తం మంగళవారం కోర్టులో హాజరుపర్చారు.ఈ సందర్భంగా తూప్రాన్ ఎస్సై గంగరాజు మాట్లాడుతూ మండలంలో అక్రమ ఇసుక రవాణాను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు. ఈ తరహా అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థానికంగా ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

# నాలుగు లేబర్ కోడెలను రద్దు చేయాల్సిందే

## నేడు కలెక్టరేట్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

## ఐఎఫ్టియు యూనియన్ నాయకుల పిలుపు

**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 31(నేషనలిస్ట్ వాయిస్):**

నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే బ్లాక్ డే ధర్నాను జయప్రదం చేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం రైటర్ బస్తి ఏరియాలో ఉన్న ఐఎఫ్టియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కోడ్ లను ఏప్రిల్ ఒకటి నుండి అమలు చేయాలని రాష్ట్రాలకు హుకుం జారీ చేసిన ఆర్డర్లను రద్దు చేయాలని కోరారు. పాత చట్టాలను రద్దు చేసి ఆ చట్టాల స్థానంలో కోడ్ లను తీసుకొస్తుందన్నారు. ఎంతోమంది అమరవీరుల త్యాగంతో సాధించుకున్న కార్మికుల హక్కులను నరేంద్ర మోడీ ప్రభుత్వం రద్దు చేస్తుందని మండిపడ్డారు. బానిస వ్యవస్థలోకి కార్మిక వర్గాన్ని నేడుతుందని పేర్కొన్నారు. కార్పొరేట్ వ్యవస్థను పెంచి పోషించడం లక్ష్యంగా బిజెపి పని చేస్తుందని విమర్శించారు. ఏప్రిల్ ఒకటి నుండి రాష్ట్ర ప్రభుత్వాలు కోడ్ లను అమలు చేసిన చేయకపోయినా కొత్త కోడ్ లను రద్దు చేసే వరకు పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు కొత్తగూడెం ఏరియా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మోత్కూరి మల్లికార్జునరావు, సంజు, రాధ, కరుణ, రాజేశ్వరి, శరత్, అవినాష్, నాగలక్ష్మి, జీవన్ తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ - 2026 నిర్వహణ





**హైదరాబాద్, మార్చి, 31. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఎంసీఆర్ హెచ్ఆర్డీ ఇనిస్టిట్యూట్‌లో రాష్ట్ర స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్-2026ను నిర్వహించారు. తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి 150 మంది పోటీదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. "కేంద్ర బడ్జెట్ 2026: వికసిత్ భారత్-2047 దిశగా యువతకు మార్గాన్ని బలోపేతం చేయటం" ఇతివృత్తంపై పోటీదారులు చర్చించి అభిప్రాయాలను, విధానపరమైన సూచనలను పంచుకున్నారు.సీనియర్ ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ విద్యాభ్యాసంతో పాటు నైపుణ్యాభి వృద్ధి ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో కేవలం ప్రభుత్వ ఉద్యోగాలపైనే ఉపాధి అవకాశాలు లేవని.. పరిస్థితులకు అనుగుణంగా మార్పు, ఆవిష్కరణ, పని నైపుణ్యంపై ఆధారపడి ఉన్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంచాలకులు శ్రీ అన్సుమన్ ప్రసాద్ దాస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోటీదారులను ఉద్దేశించి ప్రసంగించారు. దేశ నిర్మాణ కార్యక్రమాల్లో యువత భాగస్వామ్య ప్రాముఖ్యతను స్పష్టం చేశారు. విజేతల ప?రకటనతో ఈ పోటీలు ముగిశాయి. ప్రథమ స్థానం- టి.నిఖిత, హైదరాబాద్; ద్వితీయ స్థానం- కె. అఖిల, ఖమ్మం; తృతీయ స్థానం- జె. ప్రగతి, జగిత్యాల విజేతలుగా నిలిచారు. వీళ్లు భారత పార్లమెంటులో తెలంగాణ తరపున ప్రాతినిధ్యం వహిస్తారు. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, మీడియా, కమ్యూనికేషన్ అధికారిణి శ్రీమతి వర్గంతి గాయత్రి, ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ (ఈఎఫ్ఎల్‌యూ) అసోసియేట్ ప్రొఫెసర్ శ్రీ రాజారాం, సీనియర్ జర్నలిస్టు శ్రీ దిలీప్ రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి.ఎన్. జగన్ జ్యూరీ ప్యానెల్ సభ్యులుగా ఉన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా యూత్ అధికారి శ్రీ టి. ఇసయ్య నిర్వహించారు. మై భారత్ అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తూప్రాన్‌లో మండల స్థాయి బాలల సంరక్షణ కమిటీల బలోపేతంపై వర్క్‌షాప్

**తూప్రాన్, మార్చి 31**

మెదక్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు ప్లాన్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో మండల స్థాయి బాలల సంరక్షణ కమిటీలను బలోపేతం చేయడానికి తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం వర్క్‌షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వివిధ మండలాల నుంచి ఎమ్మార్వోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంఈఓలు, సీడీపీవోలు, మెప్మా ఏపీఎంలు, పోలీస్ శాఖకు చెందిన అధికారులు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి హేమ భార్గవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో బాలల సంరక్షణను మరింత బలోపేతం చేయాలంటే అన్ని శాఖల మధ్య సమన్వయం ఎంతో అవసరమని పేర్కొన్నారు. బాలల సంక్షేమానికి సంబంధించిన సమస్యలను సమగ్రంగా అంచనా వేయడానికి జిల్లా స్థాయిలో ప్రత్యేక సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సర్వేను విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పనిచేయాలని కోరారు.అలాగే, అందరి సహకారంతో మెదక్ జిల్లాను 'చైల్డ్ ఫ్రెండ్లీ జిల్లా'గా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు ఉప్పలయ్య, ప్లాన్ ఇండియా ప్రతినిధులు, మిషన్ వాత్సల్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ....

## -11 మందికి రూ.3.42 లక్షల అందజేత -తడపాకల్ లో మరో ఇద్దరికి చెక్కులు





**మార్చ్ 31నేషనలిస్ట్ వాయిస్**

నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండల కేంద్రంలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యల్లో భాగంగా ఈ చెక్కులు అందజేశారు. ఈ సంద ర్భంగా మొత్తం రూ. 3,42,000 విలువైన చెక్కులను 11 మంది లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు అందజేశారు. లబ్ధిదారులలో రొక్కెడ లింబవ్వ, దాసరి లక్ష్మి, సుధానవేణి విజయ, కల్లూరు లక్ష్మి, పుల్లూరి రాధ, కుశ లావణ్య, పుల్లూరి గంగయ్య, మెరుగు అనిల్, బోడ వెంకటేష్, దొబ్బల సుష్మ, బర్మా పెద్ద గంగారం ఉన్నారు.కార్యక్రమంలో మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, ఎవరైనా అనారోగ్యంతో వైద్య చికిత్స కోసం ఖర్చు చేసిన బిల్లులను సమర్పిస్తే, ఒక్క రూపాయి కూడా ఖర్చు కాకుండా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించబడుతుందని తెలిపారు. ప్రజల సంక్షేమం, గ్రామాభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజాపాలనలో భాగంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజల అవసరాలను తీర్చుతోందని పేర్కొన్నారు.ఈ చెక్కుల మంజూరుకు కృషి చేసిన బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్‌కు కాంగ్రెస్ పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివన్నోల్ల శివకుమార్, రేండ్ల రాజారెడ్డి, ఉపసర్పంచ్ సున్నసపు శ్రీను, దండేవోయిన సాయి, తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తడపాకల్‌లో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఏర్గట్ల మండలం తడపాకల్ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన మట్టల నర్సు మరియు నర్ర అక్షిత్ లకు ఆర్థిక సహాయం కింద చెక్కులను కాంగ్రెస్ నాయకులు అందజేశారు.ఈ చెక్కుల మంజూరుకు కృషి చేసిన బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అవసరమైన వారికి సహాయం అందడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జింక స్వప్న అనిల్ , స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యార్థుల్లో నమ్మకం పెంపొందించిన "చెలిమి"...





**మార్చ్ 31 ఏర్గట్ల నేషనలిస్ట్ వాయిస్**

ఏర్గట్ల ఉన్నత పాఠశాలలో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు తరగతి గదిలో బోధన పట్ల ఆసక్తిని కలిగించేందుకు ఉద్దేశించిన "చెలిమి" కార్యక్రమం నిర్వహించారు. పీఎం శ్రీ పథకం కింద పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు కె. గంగామోహన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. విద్యార్థులకు అనుకూలమైన, సానుభూతి పూర్వక వాతావరణాన్ని తరగతి గదిలో ఏర్పరచడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థులను చురుకుగా పాల్గొనేలా వివిధ సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహించారు. తమ ఆలోచనలకు అనుగుణంగా నేమ్ ట్యాగ్‌ల తయారీ, తోటి స్నేహితులను అనుకరించే మిర్రర్ రిఫ్లెక్షన్, తమ అభిరుచులు, అలవాట్లను ప్రతిబింబించే హ్యాండ్ డ్రాయింగ్ కార్యక్రమాలు నిర్వహించారు.
అలాగే మైండ్ ఫుల్ బ్రీతింగ్, మైండ్ ఫుల్ సీయింగ్, స్క్వేర్ బ్రీతింగ్ టెక్నిక్, స్పెషల్ వాక్, బ్యూటిఫుల్ యు, మిల్లింగ్ యాక్టివిటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం ఆహ్లాదకర వాతావరణంలో సాగింది.
ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణాచారి మాట్లాడుతూ, "చెలిమి" కార్యక్రమం ద్వారా విద్యార్థులు సులభంగా విషయాలను అర్థం చేసుకునే అవకాశముంటుందని తెలిపారు. బట్టీ పట్టే విధానానికి బదులుగా ఆనందంతో, ఆసక్తితో నేర్చుకునేలా ఈ కార్యక్రమం దోహదపడుతుందని చెప్పారు. విద్యార్థుల్లో పాఠశాల పట్ల స్నేహపూర్వక భావన పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మునిరుద్దీన్, ప్రసాద్, రాజశేఖర్, సమిత, ఎస్. శ్రీనివాస్, విజయ్, రాజేందర్, రాజనర్సయ్య, గంగాధర్, జ్యోతి, ట్వింకిల్ కుమార్, నరేష్, కోమలి, కృష్ణవేణి, రిషిక తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభలకు పక్కా సన్నాహాలు...






నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలోనిరాబోయే ఏప్రిల్ 2న జరగనున్న గ్రామ సభలను విజయ వంతంగా నిర్వహించేందుకు సిరికొండ మండలంలో అధికార యంత్రాంగం సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రత్యేక అధికారి నాగోరావు వివిధ శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.గ్రామ సభలు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే వేదికగా ఉండాలని, ప్రతి గ్రామంలో విస్తృత స్థాయిలో ప్రజల పాల్గొనడం ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీరు, విద్యుత్, రహదారులు, పింఛన్లు, ఆరోగ్యం, విద్య వంటి ప్రధాన అంశాలపై ప్రజల అభిప్రాయాలు సేకరించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు.

సభల తేదీలు, సమయాలపై గ్రామాల్లో ముందుగానే ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్యపరచాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో సమస్యల నమోదు కోసం ప్రత్యేక రిజిస్టర్లు నిర్వహిస్తూ, వెంటనే పరిష్కరించగల అంశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిష్కారం కావాల్సిన ఇతర సమస్యలను ఉన్నతాధికారులకు నివేదించి త్వరితగతిన పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని చెప్పారు.

అదేవిధంగా, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం, అర్హులైన లబ్ధిదారులను గుర్తించడం, గ్రామాభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేయడం వంటి అంశాలను సభల్లో ప్రధానంగా చర్చించాలని పేర్కొన్నారు. ప్రతి శాఖ అధికారి తమ విభాగానికి సంబంధించిన పూర్తి వివరాలతో హాజరై ప్రజల ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఎంపీడీవో మనోహర్ రెడ్డి, తహసీల్దార్ రవీందర్ రావు, ఎంపీఓ తారాచంద్, హెడ్‌మాస్టర్ సతీష్ గౌడ్‌తో పాటు మండలంలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సర్పల్లి తండాలో స్వచ్ఛతకు శ్రీకారం

## - చెత్త వేర్వేరు సేకరణకు చర్యలు.

నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని సర్పల్లి తండాలో చెత్త నిర్వహణపై ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి సూచనలతో గ్రామంలోని ప్రతి ఇంటికి తడి చెత్త, పొడి చెత్త వేరు చేసేందుకు రెండు డస్ట్‌బిన్లు పంపిణీ చేశారు.గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మనోహర్ రెడ్డి, హౌసింగ్ ఏఈ అనూష, సర్పంచ్ చందర్ నాయక్, పంచాయతీ కార్యదర్శి మాలావత్ రాజు నాయక్, విడిసి చైర్మన్ రాజేందర్, కారోబార్ సభ్యులు శ్రీనివాస్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు ఉత్సాహంగా హాజరై కార్యక్రమానికి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ చందర్ నాయక్ మాట్లాడుతూ, గ్రామంలో ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడాన్ని ఇకపై సహించబోమని స్పష్టం చేశారు. ప్రతి ఇంటికి అందించిన డస్ట్‌బిన్లను తప్పనిసరిగా వినియోగించి, తడి చెత్త--పొడి చెత్తను వేరు చేసి సేకరణ సమయంలో ఇవ్వాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై పంచాయతీరాజ్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గ్రామ పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తేనే స్వచ్ఛ గ్రామ లక్ష్యం సాధ్యమవుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంతో సర్పల్లి తండాను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే దిశగా ముందడుగు పడిందని తెలిపారు.



## చట్టాలపై విద్యార్థులకు అవగాహన

**నూతనకల్, మార్చి 31,నేషనలిస్ట్ వాయిస్**

నూతనకల్ పోలీస్ స్టేషన్ లో జడ్పిహెచ్ఎస్ నూతనకల్ 9వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలలో ఉన్నటువంటి పోలీస్ చట్టాల గురించి మంగళవారం నూతనకల్ సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు అవగాహన కల్పించారు. ఇట్టి అవగాహనలో సమస్యల మీద పోలీస్ స్టేషన్ కు వచ్చినప్పుడు పిటిషన్ ఎలా ఇవ్వాలి, ఎఫ్ఐఆర్ ఎలా చేస్తారు, ఎంక్వయిరీ ఎలా చేస్తారు, కోర్టుకు సరెండర్ ఏ విధంగా చేస్తారు, మొదలగు విషయాలపై పూర్తిగా అవగాహన కల్పించారు. అంతేకాకుండా గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ మాదకద్రవ్యాల వినియోగం వలన అనర్థాలు, ఫోక్సోచట్టం, సైబర్ నేరాలు, ఆన్లైన్ గేమింగ్ లపై విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు చక్కగా వివరణ ఇచ్చి మంచిగా అవగాహన కల్పించారు. అమ్మాయిలకు భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యల గురించి ఎలా బయటపడాలి అని మంచి ఉదాహరణలతోని వివరించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఎండి సమ్మద్ , పద్మం మల్లయ్య, పులుసు శ్రీనివాస్, యాస రాంకుమార్ రెడ్డి, నాగిరెడ్డి ఉమేష్ రెడ్డి, ముంతాజ్ భాను, మాధవ రాణి, ఝాన్సీ, మహిళా కానిస్టేబుల్ త్రివేణి, కార్తీక, సిబ్బంది బానోతు మల్చూరు మొదలగు సిబ్బంది పాల్గొన్నారు.



## మాజీ జెడ్పిటిసి మృతికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి నివాళులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 31, నేషనలిస్ట్ వాయిస్:**

కామారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మాచారెడ్డి మండల మాజీ జడ్పిటిసి సభ్యురాలు గ్యార లక్ష్మి మృతి చెందడంతో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆమెకు ఘనంగా నివాళులు అర్పించారు. మంగళవారం ఆమె స్వగ్రామం పోతారం గ్రామానికి వెళ్లిన ఆయన, గ్యార లక్ష్మి పార్తివ దేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, గ్యార లక్ష్మి జడ్పిటిసి సభ్యురాలిగా, మార్కెట్ కమిటీ చైర్మన్‌గా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి ప్రజల మనస్సుల్లో మంచి గుర్తింపు సంపాదించుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు నిమ్మ విజయ్ కుమార్ రెడ్డి, పంపరి లక్ష్మణ్, కౌన్సిలర్ తాటి ప్రసాద్, మాజీ కౌన్సిలర్లు పంపరి శ్రీనివాస్, జమిల్, జూలూరి సుధాకర్, చాట్ల వంశీ, సాయిబాబా, నాయకులు రాజశేఖర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల మాక్ పార్లమెంట్ సభా...

నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని పీఎం తెలంగాణ మోడల్ స్కూల్ ఒ జూనియర్ కళాశాల, సిరికొండలో నిర్వహించిన మాక్ పార్లమెంట్ కార్యక్రమం ఆకర్షణీయంగా సాగింది.తహసీల్దార్ రవీందర్ కార్యక్రమాన్ని ప్రారంభించగా, సబ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ ప్రత్యేక అతిథిగా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధికార, ప్రతిపక్ష పాత్రలను పోషిస్తూ పార్లమెంట్ శైలిలో చర్చలు నిర్వహించారు. డిజిటల్ సేవల విస్తరణ, మహిళల భద్రత, అంతర్జాతీయ పరిణామాలు వంటి అంశాలపై ప్రశ్నలు అడిగి సమాధానాలు ఇచ్చారు. సభలో చురుకైన వాదోపవాదాలు నిర్వహిస్తూ తమ ప్రతిభను చాటుకున్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంపొందించడం, నాయకత్వ గుణాలు, వాక్చాతుర్యాన్ని అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అతిథులు విద్యార్థుల ప్రదర్శనను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో సమాజానికి మార్గదర్శకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.






# కిష్టారెడ్డిపేట, అమీన్‌పూర్‌లో నిర్మాణాల కూల్చివేత





**పటాన్‌చెరు, మార్చి 31, నేషనలిస్ట్ వాయిస్:**

పటాన్‌చెరు పరిధిలోని కిష్టారెడ్డిపేట గ్రామం సర్వే నం.164లో, అలాగే అమీన్‌పూర్ గ్రామం సర్వే నంబర్లు 630, 1112లో ఉన్న అక్రమ నిర్మాణాలను అధికారులు మంగళవారం కూల్చివేశారు. ప్రభుత్వ భూములపై అనుమతి లేకుండా నిర్మించిన ఈ కట్టడాలను గుర్తించిన రెవెన్యూ మున్సిపల్ అధికారులు సంయుక్తంగా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వ భూములపై ఎటువంటి ఆక్రమ ణలను సహించబోమని హెచ్చరించారు. ముందస్తు నోటీసులు ఇచ్చినా పట్టించుకోక పోవడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కూల్చివేత కార్యక్రమం సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## శ్రీ గాయత్రి ఆశ్రమంలో రిటైర్డ్ ఉద్యోగులతో ఆత్మీయ స్పర్శ కార్యక్రమం

**దమ్మపేట, మార్చి 31, నేషనలిస్ట్ వాయిస్:**

దమ్మపేట మండల కేంద్రంలో గల గాయత్రీ ఆశ్రమం వ్యవస్థాపకులు ప్రేమ్ సుస్తిర గురూజీ తన 65 వ పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం శ్రీ గాయత్రి ఆశ్రమంలో రిటైర్డ్ ఉద్యోగులతో ఆత్మీయ స్పర్శ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ చాలీసా భక్త బృందం, రామదండు భక్తులు చుట్టూ ప్రక్క ప్రాంతాల గాయత్రీ అమ్మవారి భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురూజీ మాట్లాడుతూ 2001వ సంవత్సరంలో ప్రారంభం అయిన ఆశ్రమం 2026 జూన్ 23, 24 సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా నిర్వహించనున్నాము అని తెలియజేశారు. అన్న ప్రసాదం స్టీల్ ప్లేటులో, మంచినీరు స్టీల్ గ్లాసులో వాడటం ప్లాస్టిక్ వాడకుండా పర్యావరణం రక్షించడంలో ఆశ్రమ నియమము ఆదర్శం అన్నారు. ప్రస్తుతము జీవిస్తున్న కుటుంబాల్లో పెద్ద వాళ్ళను గౌరవించని పరిస్థితి చాలా బాధాకరం కల్గిస్తుందని అన్నారు. మహిళలను గౌరవించని సంప్రదాయం సమాజంలో కొనసాగటం ఆవేదన కల్గిస్తుందని స్పష్టం చేశారు. ఆది శంకరాచార్యులు సనాతన ధర్మాన్ని, దేశవ్యాప్తంగా నాలుగు దిక్కులా పీఠాలను స్థాపించారని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో మొట్ట మొదటగా అమర యోగి, గురువు మహావతార్ బాబాజీ విగ్రహ స్థాపన ఆధ్యాత్మికతకు, ధ్యానానికి ప్రతీకగా ఆశ్రమంలో నెలకొల్పామని అన్నారు. ఏప్రిల్ 16వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 12 వరకు ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించ బోతున్నాం అని తెలియజేశారు. హనుమాన్ చాలీసా భక్త బృందం సభ్యులకు అమ్మవారి చీరలను ఇచ్చి వారి సేవలను కొనియాడారు. రిటైర్డ్ ఉద్యోగుల సమక్షంలో రావెల్లి అజయ్ కుమార్, అద్దంకి లక్ష్మీనారాయణ లను శాలువాలతో సత్కరించారు. ఆశ్రమంలో భక్తులు తోడుంటే మరిన్నీ ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేద్దాం అన్నారు. ఆశ్రమముకు సేవకులు కావాలి అన్నారు. మిత్రులు వరప్రసాద్ తో గల సాన్నిహిత్యం తెలియజేశారు. గడిచిన పాతిక సంవత్సరాలలో దమ్మపేట మండల చుట్టూ ప్రక్కల చాలా మంది తనకు, ఆశ్రమంకు సహాయ సహకారాలు అందించారని తెలియజేశారు. నెలలో 15 రోజులు ఆశ్రమంలోనే అందుబాటులో ఉంటానని, మీ కుటుంబంలో పుట్టిన రోజు వేడుకలు, వివాహ వార్షికోత్సవాలు కుటుంబ సభ్యులు చేయకపోతే ముందస్తుగా సమాచారం ఇస్తే నేను చేస్తాను అని అన్నారు. తదనంతరం భక్తులు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. వచ్చిన వృద్ధులు తినటానికి స్వయంగా ఆహారం అందించారు. వచ్చినవారికి అన్నప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సూర్యనారాయణ, నంగెడ్ల కనకదుర్గ, తిరునగరి సంధ్య, వర్ధనమ్మ, మాడా వైకుంఠరావు, అత్యం వెంకటేశ్వరరావు, పసుమర్తి రామభద్రం కుసుమాంబ, మధు, షేక్ గోరె, పిట్టల రాంబాబు, చిక్కాల శ్రీనివాసరావు, కారుమూరి సతీష్, పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా శ్రీను రమణి తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ విడుదల చేయాలి






## బిఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్.

**కరీంనగర్ మార్చ్ 31(నేషనలిస్ట్ వాయిస్)**

రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సచివాలయం ఎదురుగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. వారికి మద్దతుగా నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రిటైర్డ్ ఉద్యోగులు ప్రజలకు ఎంతో సేవ చేసి ఉన్నారని ఉద్యోగ సమయంలో వారు దాచుకున్న డబ్బులు ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. 25 వేల మంది రిటైర్డ్ ఉద్యోగులు ఉన్నారని.. వారు రిటైర్డ్ అనంతరం పిల్లల వివాహానికి కావచ్చు ఇల్లు నిర్మించుకోవడం కోసం కావచ్చు.. ఇలా భవిష్యత్తు కొరకు ఉద్యోగం చేస్తున్న సమయంలో దాచుకున్న డబ్బును రిటైర్డ్ అయిన తర్వాత వస్తుందని ఎదురు చూసే వారికి కాంగ్రెస్ ప్రభుత్వం మొండిచేయి చూపిందన్నారు. రిటైర్డ్ బెనిఫిట్స్ రాక రెండున్నరెండ్లుగా సుమారు 50మంది వరకు మానసి కక్షోభకు గురై మరణించడం చాలా బాధాకరమన్నారు. కాంట్రాక్ట్ లలో కమిషన్ల కోసం ప్రభుత్వం సుమారు 63 వేల కోట్లను విడుదల చేసిందని ఆరోపించారు. కేవలం గత ప్రభుత్వం ముందు ఉండడంలో ప్రభుత్వ ఉద్యోగుల కృషి మరువలేనిదన్నారు. కేవలం కక్ష సాధింపు ధోరణితో మాత్రమే రిటేడ్ ఉద్యోగుల బెనిఫిట్స్ను ప్రభుత్వం విడుదల చేయలేదని ఆరోపించారు. రిటైర్డ్ ఉద్యోగుల పక్షాన.. బారాస డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు అసెంబ్లీలో మాట్లాడాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రిటైర్డ్ ఎంప్లాయిస్ హక్కుల సాధన కోసం బారాసా ఎప్పుడు మద్దతు ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ బాధ్యులతోపాటు.. నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ ,బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రామడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రన్ని డాక్టర్ సుధా రాజేంద్ర ఆకస్మిక తనిఖీ:





**రామడుగు:నేషనలిస్ట్ వాయిస్:**

రామడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అదనపు(డిఎం) (హెచ్ఓ) డాక్టర్ సుధా రాజేంద్ర కరీంనగర్ వారు (డీపీఎం)(ఎయిడ్స్ కంట్రోల్ యూనిట్) సురేందర్ రెడ్డి మంగళవారం సందర్శించారు.(హెచ్పివి)వాక్సినేషన్ లో ప్రత్యక్షంగా పాల్గొని (హెచ్పివి) వాక్సిన్ ఉపయోగాలు పిల్లలకు మరియు వారి తల్లీ తండ్రులకు డాక్టర్ క్లుప్తంగా వివరించారు. లెప్రసి సర్వే రిపోర్ట్స్ మరియు ల్యాబ్ టెస్టస్ (హెచ్ఐవి శాంపిల్స్) అనుమానం ఉన్న ప్రతి వ్యక్తి కి పరీక్షలు చేయాలని డాక్టర్ సుధా రాజేంద్ర ఆదేశించారు.

**ఆరోగ్య మహిళా స్కీనింగ్ వివరాలు అడిగి తెలుసు కొన్నారు.**





ఈ సందర్భన లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్. గ్రీష్మన్య (ఎంఎల్ హెచ్పి) డాక్టర్.భాగ్య శ్రీ(సిహెచ్ఓ)వెంకటేశం సూపర్ వైసర్ పవన్ కుమార్(ఎల్ టి) ప్రశాంత్(ఏఎన్ఎం)లు సునీత ఆగమ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఖబడ్దార్ కౌశిక హరి.... మేయర్ మహంకాళి స్వామి

**నేషనలిస్ట్ వాయిస్, గోదావరిఖని:**

రామగుండం కార్పొరేషన్ అభివృద్ధిని జీర్ణించుకోలేక బి ఆర్ఎస్ నాయకుడు కౌశిక హరి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఖబర్దార్ కౌశిక హరి అని రామగుండం కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి అన్నారు. మంగళ వారం నాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ........ కార్పొరేటర్లతో,నాయకులతో కలిసి ప్రెస్ మీట్ లో మాట్లాడుతున్న మేయర్ మహంకాళి స్వామి. అభివృద్ధి ప్రదాత పై మాట్లాడితే సహించేది లేదు కౌశిక హరి ఖబర్దార్..... మేయర్ మహంకాళి స్వామి. వేల కోట్లతో రామగుండం అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేక ఎమ్మెల్యే పైన బురద జల్లే కార్యక్రమం చేస్తున్న కౌశిక్ హరి..... రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాగూర్ ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడితే ఖబడ్దార్ కౌశిక హరి...... మేయర్ మహంకాళి స్వామి బిడ్డ కౌశిక్ హరి ఇకపై హెచ్చరికలు ఉండవు జరిగే పరిణామాలకు మీరే బాధ్యులు అంటూ భగ్గుమన్న మేయర్ మహంకాళి స్వామి. చౌరస్తాలో షాపింగ్ కాంప్లెక్స్ వెళ్లి చూడు కౌశిక్ ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి.80 కోట్లతో రామగుండంలో ఐటిఐ ని ఏటిసిగా మార్చి ఈరోజు అందరికీ కూడా ట్రైనింగ్ ఇప్పిస్తున్నారు ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్. రామగుండంలో జరిగే అభివృద్ధి రోడ్లు డ్రైనేజీలు ప్రతి చోట జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్చుకోలేక పిచ్చి లేసి ఎక్కడబడితే అక్కడ ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడు కుంటూ తిరుగుతున్నాడు కౌశిక హరి బూడిద దొంగ ఇసుక దొంగ జన్కో భూముల కబ్జా నివి నువ్వు కౌశిక హరి మేయర్ మహంకాళి స్వామి

క్యాంపు కార్యాలయంలో మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ.గత ఆరు నెలల కాలం నుండి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఒక సైకో వ్యక్తి తిరుగుతా ఉన్నాడు ప్రజలు జర జాగ్రత్తగా గోదావరి ఒడ్డుల మీద, ఓసిపిల పొండి, గుట్టల మీద చెట్ల పొంటా తిరుగుతున్నాడు కౌశిక హరి., గత పది సంవత్సరాల లో ఎన్నడు కూడా ప్రజల కోసం ఎందుకు ఆలో చించలేదు బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్, సోమారపు సత్యనారాయణ, కనీస ప్రజల పట్ల పట్టింపు లేని సోనీ లేకుండా వ్యవహరించారు, టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు మంచినీరు ఇవ్వాలి ఇబ్బందులకు గురవుతున్నారు అనేసి ఎన్నో మారుగా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అనేక సందర్భంలో ధర్నాలు చేయడం జరిగింది,......ఈరోజు ప్రజా ప్రభుత్వం ప్రజా పాలనలో రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాగూర్ ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళుతుంటే ఓర్వలేక, చూడలేక, జీర్ణించుకోలేక, ఎమ్మెల్యే పై నిందలు లేనిపోని మాటలు మాట్లాడుకుంటూ తిరుగుతున్న ఈ కౌశిక హరికి సిగ్గు ఉండాలి.......కోరు కంటి చందర్ ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు ఈ కౌశిక హరి కి ధర్నాలు గుర్తుకు రాలే ప్రెస్ మీట్ లు గుర్తుకు రాలే ఎందుకంటే ప్రతి నెల జేబు నిండా బూడిద ఇసుక దందా పైసలు పంపించేవాడు కోరుకొంటి చందర్ ఈరోజు ఎమ్మెల్యే ఎక్కడ కూడా అవినీతి జరగకుండా చూస్తూ ప్రజలకు మేలు జరిగే విధంగా ఈ ప్రాంతం అభివృద్ధి దిశలో రాష్ట్రంలో ముందడుగులో ఉండే విధంగా ముందుకు వెళ్తుంటే ఓర్వలేక నానా రకాల అపోహాలు సృష్టించి అబద్ధపు ప్రచారం చేస్తూ నిందలు వేసుకుంటూ వెళ్తున్నాయి. కౌశిక హరికి ప్రజలు బుద్ధి చెప్తారు.



# పర్యావరణ ప్రేమికులకు సన్మానం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి (నేషనలిస్ట్ వాయిస్) మార్చి : 31**

భద్రాద్రి ప్రముఖ పర్యావరణ కార్యకర్తలు డా. గోళ్ళ భూపతి రావు మరియు జె.వి.ఎస్ చంద్రశేఖర్‌లను పాకాల దుర్గాప్రసాద్ సన్మానించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో వీరి పర్యావరణ సేవలను గుర్తించి శాలువాతో ఘనంగా సత్కరించారు.డా. భూపతి రావు, చంద్రశేఖర్‌లు మొక్కల పెంపకం, సంరక్షణ, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ, నీటి నిల్వల పరిరక్షణ, అటవీ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు వంటి అనేక పర్యావరణహిత కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్నారు.ఈ సందర్భంగా పాకాల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, వీరిద్దరూ రాష్ట్రవ్యాప్తంగా నిస్వార్థంగా చేస్తున్న సేవలు అమూల్యమని అన్నారు. పదవీ విరమణ తర్వాత కూడా సమాజ సేవలో ముందుండి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.సన్మానితులు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో తమ సేవలను కొనసాగిస్తామని, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. పేదవారికి సహాయం అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాకాల లక్ష్మీ పాల్గొన్నారు.






# కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జిల్లా స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పరీక్షలు నిర్వహణ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి (నేషనలిస్ట్ వాయిస్) మార్చి:31**

కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో మంగళవారం తెలంగాణ క్రీడా పాఠశాలలో నాలుగవ తరగతి ప్రవేశాల కోసం జిల్లా స్థాయి ఎంపిక పరీక్షలను నిర్వహించారు. ఈ ఎంపిక ప్రక్రియలో భాగంగా విద్యార్థులకు పలు శారీరక దృఢత్వం మరియు నైపుణ్యాల ఆధారిత పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా అభ్యర్థులకు ఎత్తు, బరువు కొలతలతో పాటు 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 6ఐ10 మీటర్ల షటిల్ రన్, 800 మీటర్ల పరుగు పందెం, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ తదితర విభాగాలలో పరీక్షలు నిర్వహించారు.ఈ పరీక్షల్లో మొత్తం 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో ప్రతిభ కనబరిచిన మొదటి పది స్థానాల్లో నిలిచిన విద్యార్థిని, విద్యార్థులను ఎంపిక చేసి, మొత్తం 20 మందిని వచ్చే నెల సికింద్రాబాద్ హకీంపేటలో గల రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాలలో జరిగే తుది ఎంపికలకు పంపించనున్నట్లు జిల్లా క్రీడా శాఖ అధికారి పరందామరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్.జి.ఎఫ్ నరేష్, కోచ్ మల్లికార్జున్, మంగీలాల్, స్టెల్లా, వేణుగోపాల్, యుగంధర్, సురేఖ తదితరులు పాల్గొన్నారు.






# బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా చంద్రుపట్ల సునీల్ రెడ్డి

**మంథని ప్రతినిధి, నేషనలిస్ట్ వాయిస్, మార్చి 31:**

మంథని నియోజకవర్గనికి చెందిన చంద్రుపట్ల సునీల్ రెడ్డి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా మరోసారి నియామకం అయ్యారు. గతంలో సునీల్ రెడ్డి బబిజెపి మంథని నియోజకవర్గం ఇన్చార్జిగా, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షునిగా పనిచేశారు. తన పై నమ్మకం తో రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన బాధ్యత కి అన్ని విధాలుగా కట్టుబడి ఉంటానని, తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు, ప్రతి ఒక్కరికి పేరు పేరు నా కృతజ్ఞతలు తెలుపుతున్నానని సునీల్ రెడ్డి వెల్లడించారు. కార్యకర్తలలో మరింత నూతన ఉత్సాహం కలిగిందని, రానున్న రోజుల్లో బీజేపీ పార్టీని మంథని నియోజకవర్గం లో మరింత బలోపేతం చేస్తానని సునీల్ రెడ్డి అన్నారు.



# జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ కు ఘన సన్మానం.

## పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్.

**జమ్మికుంట, నేషనలిస్ట్ వాయిస్ మార్చి 31..**


జమ్మికుంట మున్సిపల్ పన్నుల వసూలు చేయడంలో రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉన్నందుకు మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్ ను కాంగ్రెస్ పార్టీ పక్షాన మంగళవారం రోజున ఘన సన్మానం చేశారు,అలాగే మున్సిపల్ కి సహకరించిన జమ్మికుంట పట్టణ ప్రజలకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుంకరి రమేష్ తో పాటు సాయిని రవి, అమ్మ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు..




# మున్సిపల్ ఉద్యోగుల పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్..

**జమ్మికుంట, నేషనలిస్ట్ వాయిస్ మార్చి 31..**

జమ్మికుంట మున్సిపల్ లో విధులు నిర్వహించి మంగళవారం పదవి విరమణ పొందుతున్న గాజుల ఎల్లయ్య, బూడిద సారయ్య, దొడ్డే మొగిలి, గుల్లి మొగిలి, ల పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ గత కొంతకాలంగా జమ్మికుంట మున్సిపల్ కు అనేక సేవలందించి మంగళవారం పదవి విరమణ పొందుతున్న మీరు ఎప్పుడైనా మీకు గాని మీ కుటుంబ సభ్యులకి గాని ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని నేను మున్సిపల్ కుటుంబానికి చెందిన వాడనని మా తాత నుండి నేటివరకు మాది మున్సిపల్ కుటుంబం అని ములుగు ప్రశాంత్ కుమార్ గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యండి ఆయాజ్ , వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ (జావేద), కౌన్సిలర్స్ శీలం శ్రీనివాస్, పొనగంటి రాము, మాచెర్ల రాజు, కోలుగురి సురేష్, కూతాడి తిరుపతి, పొనగంటి విష్ణు, బత్తుల లక్ష్మణ్, దిడ్డి రాము, మంద రాజేష్, మైస రవి. తదితరులు కౌన్సిలర్లు పాల్గొన్నారు..





# గ్రామీణ స్థాయి నుండి మొబైల్ నెట్వర్క్ లను అభివృద్ధి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**నేషనలిస్ట్ వాయిస్, మంచిర్యాల :**

ప్రభుత్వ ప్రైవేట్ మొబైల్ నెట్వర్క్ లు తమ సేవలను గ్రామీణ స్థాయి నుండి విస్తరించి ప్రజలకు మెరుగైన నెట్వర్క్ సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి టెలికం కమిటీ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య శ్రీనివాస్ రావు లతో కలిసి ప్రైవేట్ నెట్ వర్క్ టి ఫైబర్ నెట్ వర్క్ ల ప్రతినిధులు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్ సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నెట్వర్క్ సేవలను గ్రామీణ స్థాయిలో మరింత అభివృద్ధి చేసి నాణ్యమైన సిగ్నల్స్ అందించే దిశగా కృషి చేయాలని తెలిపారు జిల్లా వ్యాప్తంగా బ్రాడ్ బ్యాండ్ సేవలను విస్తరించాలని మొబైల్ టవర్ల ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన సిగ్నల్స్ అందించాలని తెలిపారు. సమృద్ధి గ్రామపంచాయతీ డిజిటల్ భారత్ నిధి పథకాల ఏర్పాటు కొరకు భూసేకరణ టెలికాం మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని టెలికాం టవర్ సైట్ లకు విద్యుత్ సరఫరా విస్తరణ ప్రభుత్వ సంస్థలకు బ్రాడ్ బ్యాండ్ కనెక్టివిటీ భారత్ నెట్ ఇన్ఫ్రా వినియోగం అంశాలపై అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రైవేట్ నెట్వర్క్ లు టవర్ల ఏర్పాట్లు నిబంధనల ప్రకారం మార్కెట్ ధర ప్రకారం చెల్లింపులకు హామీ ఇచ్చినట్లయితే ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పిస్తామని తెలిపార.



# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**కమాన్ పూర్ నేషనలిస్ట్ వాయిస్ మార్చి 31.**

ముత్తారం మండలం కేంద్రంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.ఏప్రిల్ 3,4వ తేదీలలో ముత్తారం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల ప్రాంగణంలో శ్రీపాద ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సెగ్గం రాజేష్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముత్తారం మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కతట్ల వినీత్. మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# హరీష్ రెడ్డి జన్మదినం సందర్భంగా పేదలకు పండ్లు పంపిణీ, అన్నదానం చేసిన బి.ఆర్.ఎస్ శ్రేణులు

**నేషనలిస్ట్ వాయిస్, గోదావరిఖని :**

రామగుండం నియోజకవర్గం బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక శారద నగర్ లో బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం గోదావరిఖనిలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ కో ఆప్షన్ మెంబర్ తస్లీమా భాను గారి చేతుల మీదగా నిరుపేదలకు, చిన్నారులకు భోజనం, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి కేక్ కటింగ్ చేయడం జరిగినది. అదే విధంగా ప్రభుత్వాసుపత్రిలో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో పేద ప్రజలకు అండగా నిలుస్తున్న హరీష్ రెడ్డి రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఉన్నత స్థానం అదిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ కమల్, చెరుకు రఘు, శ్రీనివాస్, ప్రశాంత్, తమ్మిమ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.





# చిక్సిత కోసం రూ.3లక్షల ఎల్ఓసి అందజేత

## -ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబు

**మంథని ప్రతినిధి, నేషనలిస్ట్ వాయిస్, మార్చి 31:**

మంథని మండలంలోని దుబ్బపల్లి గ్రామానికి చెందిన అరిపెల్లి ప్రసాద్ అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు సహాయం కొరకు తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును సంప్రదించగా వెంటనే స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తశీ వీరికి రూ.3 లక్షల ఎల్వోసి మంజూరు చేసి ఇప్పించారు. మంగళవారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు వారికి హైదరాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఎల్ఓసి పత్రాలను అందజేశారు. 3లక్షల ఎల్ఓసి మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబుకు ప్రసాద్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.



# గాలి దుమారం తో మక్కజొన్న పంటకు నష్టం.

**కమాన్ పూర్ (పాలకుర్తి) నేషనలిస్ట్ వాయిస్ మార్చి 31.**



పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం లో ఆదివారం రాత్రి వేసిన గాలి దుమారం తో మొక్కజొన్న పంటకు నష్టం వాటిల్లగా వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ పరిశీలించారు. కురిసిన గాలి వానకు పాలకుర్తి లోని కన్నాల మరియు జయ్యారం గ్రామంలో నేలవాలి మొక్కజొన్న పంట నష్టం జరిగింది, ఇది సుమారు 5 నుండి 6 ఎకరాల్లో నష్టం వాటిలిందని అని ఈ సందర్భంగా రైతులతో మన పాలకుర్తి వ్యవసాయ అధికారి, ఏఈ ఓ .ఎం. యువజన, బి .శశిధర్ తో పరిశీలించడం జరిగింది. రైతులు బండారి సత్తయ్య, సందె పద్మ మరియు బి. రవీందర్ చేనులను ఇట్టి సందర్భంగా క్షేత్రస్థాయిలో పర్యటించడం జరిగింది.



# కార్మికుల సంక్షేమానికి పెద్దపీట

**నేషనలిస్ట్ వాయిస్:తాండూర్**

సింగరేణి యాజమాన్యం కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని గోలేటి ఏరియా జనరల్ మేనేజర్ విజయభాస్కర్ రెడ్డి అన్నారు శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా మాదారం టౌన్షిప్ లోని కోదండ రామాలయంలో జరుగుతున్న పూజా కార్యక్రమంలో జిఎం దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం రోజుల నుండి సీతారామ కళ్యాణ మహోత్సవం ప్రారంభమైనప్పటి నుండి నేటి వరకు ఎంతో భక్తిశ్రద్ధలతో ప్రతిరోజు పూజా కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు మానసిక ప్రశాంతత కోసం ప్రతి రోజు ఉదయం సాయంత్రం వేళలో దేవాలయాలను సందర్శించడం ఎంతో మంచిది అన్నారు ఇంత మంచి కార్యక్రమానికి నేను రావడం మర్చిపోలేని జ్ఞాపకం అన్నారు ఆలయ పూజారి అవధూత శర్మ జిఎం దంపతులతో పాటు బెల్లంపల్లి ప్రాజెక్టు అధికారి ఉమాకాంత్ దంపతులకు వేదమంత్రాలతో ఆశీర్వచనం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని తిలగించడానికి సుదూర ప్రాంతాల నుంచి ఎంతోమంది భక్తులు హాజరు అయ్యారు.



# ఈదురు గాలులకు మామిడి పంట నష్టం... రైతుల కంట నీరు

**నేషనలిస్ట్ వాయిస్;తాండూర్**

మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలో రాత్రి వీచిన ఈదురు గాలులతో కూడిన వర్షానికి మామిడి పంట తీవ్రంగా దెబ్బతింది. చేతికొచ్చిన పంట చెట్ల నుంచి రాలిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో కష్టపడి పెంచిన పంట ఒక్కసారిగా నష్టపోవడంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. మండల వ్యాప్తంగా మామిడి పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణ భరోసా కల్పించాలని, జరిగిన నష్టాన్ని సంబంధిత అధికారులు అంచనా వేసి తగిన నష్టపరిహారం అందించాలని ప్రజలు, బాధిత రైతులు కోరుతున్నారు.





# అప్రమత్తతతో దొంగతనాన్ని అడ్డుకున్న మహిళా కార్మికురాలు: జీ ఎం ఎన్. రాధాకృష్ణ ప్రశంసలు

మందమర్రి, (నేషనలిస్ట్ వాయిస్ దినపత్రిక విలేఖరి)



సింగరేణి సంస్థ ఆస్తులను కాపాడటంలో అత్యంత అప్రమత్తత, నిజాయితీ ప్రదర్శించిన కేకే ఓపెన్ కాస్ట్ (కె కె ఓ సి) బేస్ వర్క్‌షాప్ జనరల్ అసిస్టెంట్ ఎం. శ్రీలతను మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ (జి ఎమ్) ఎన్. రాధాకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు. సంఘటన వివరాలు: మందమర్రి ఏరియాలోని కేకే ఓపెన్ కాస్ట్ బేస్ వర్క్‌షాప్‌లో మొదటి షిఫ్ట్‌లో విధుల్లో ఉన్న ఎం. శ్రీలత, వర్క్‌షాప్‌లోని విలువైన సామాగ్రిని అదే గనిలో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్న ఓ వ్యక్తి దొంగతనంగా తరలిస్తుండటం గమనించారు. ఏమాత్రం తడబడకుండా ఆమె సదరు వ్యక్తిని పట్టుకొని, వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. ఆమె సమయస్ఫూర్తి వల్ల సంస్థ ఆస్తి చోరీకి గురికాకుండా నివారించబడింది. ప్రశంసా పత్రం ప్రదానం: శ్రీలత ప్రదర్శించిన ధైర్యాన్ని, బాధ్యతాయుత ప్రవర్తనను గుర్తించిన ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ , మంగళవారం నాడు తన కార్యాలయంలో ఆమెకు "ప్రశంసా పత్రం" అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ.. సంస్థ పట్ల అంకితభావంతో పనిచేసే ఇలాంటి కార్మికులు అందరికీ ఆదర్శమని కొనియాడారు. విధుల్లో అప్రమత్తంగా ఉండి సంస్థ ఆస్తులను కాపాడటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సెక్యూరిటీ

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణపై అవగాహన సమావేశం

మందమర్రి , నేషనలిస్ట్ వాయిస్ దినపత్రిక విలేఖరి

మందమర్రి మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఏస్ ఐ ఆర్)––2026 కార్యక్రమానికి సంబంధించి మండల తహసీల్దార్ సతీష్ కుమార్ సమావేశంలో వివరాలు తెలియజేశారు. మండలంలోని ప్రతి ఓటరు తమ ఓటరు గుర్తింపును తప్పనిసరిగా సరిచూసుకుని, బూత్ లెవల్ ఆఫీసర్ (బి ఎల్ వో)కు ఎన్యూమరేటర్ ఫారంలో పూర్తి వివరాలతో సమర్పించాలని ఆయన సూచించారు. ఓటరు గుర్తింపు కార్డులో ఏవైనా పొరపాట్లు ఉన్నట్లయితే వాటిని సరిచేసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయిలో సహాయకులుగా పని చేయడానికి బూత్ లెవల్ ఏజెంట్లు (బి ఎల్ ఎ)ను నియమిస్తారని, వారి సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో ప్రతి ఓటరు పాల్గొని సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ సంతోష్‌తో పాటు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.




# సజావుగా సాగిన మంథని సహకార సంఘం సర్వసభ్య సమావేశం

-పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు, సంఘ సభ్యులు

మంథని ప్రతినిధి, నేషనలిస్ట్ వాయిస్, మార్చి 31:

మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో మంగళవారం జరిగిన 88వ సర్వ సభ్య సమావేశం సజావుగా జరిగింది. సంఘ అఫిషియల్ పర్సన్ ఇంచార్జి కె.అనిల్ కుమార్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న, మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, టీజీఈఆర్సి సలహాదారు శశిభూషణ్ కాచే, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, ఆర్టిఐ మెంబర్ మంథని సురేష్, సంఘ మాజీ చైర్మన్ కొత్త శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మాజీ ఎంపిపి కొండ శంకర్, మాజీ ఏఎంసి చైర్మన్ ఆకుల కిరణ్, సంఘ మాజీ చైర్మన్ ఎక్కేటి అనంత రెడ్డి, కెడిసిసి బ్యాంకు మేనేజర్ కె.ఉదయశ్రీ, మున్సిపల్ కౌన్సిలర్లు, సంఘ మాజీ డైరెక్టర్లు, పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొని పలు అంశాలపై ప్రసంగిశీచారు. ఈ సందర్భంగా సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ జమ ఖర్చుల పట్టికను చదివి వినిపించారు. అలాగే సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమివ్వడం తో పాటు సభ్యుల సూచనలను తీసుకున్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు కుర్ర లింగయ్య, మద్దికట్ల స్రవంతి, జంబోజు శ్రీమతి, వేముల లక్ష్మి, ఎల్లంకి వంశీధర్, సర్పంచు ఆర్ల నాగరాజు, పోచయ్య, గుడిసె గట్టయ్య, గట్టయ్య, సంఘ మాజీ డైరెక్టర్లు ఆకుల రాజబాపు, మాచిడి రాజుగౌడ్, పెద్దిరాజు ప్రభాకర్, రావికశీటి సతీష్ కుమార్, కొత్త శ్రీనివాస్, దేవల్ల విజయ్ కుమార్, నాయకులు మూల పురుషోత్తం రెడ్డి, రామడుగు మారుతి, గోటికార్ కిషన్,గుండా పాపారావు, పర్శవేన మోహన్,ఎరుకల ప్రవీణ్, అయిలి శ్రీనివాస్, ఊట్ల అనిల్, డిగంబర్. , మంథని లక్ష్మణ్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# మహిళల సంక్షేమం ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

నేషనలిస్ట్ వాయిస్, మంచిర్యాల :



రాష్ట్రంలోని మహిళల సంక్షేమం ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్ డిప్యూటీ మేయర్ సల్లా రమ్య అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి ఆర్ టి సి మంచిర్యాల డిపో మేనేజర్ జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధి అనితలతో కలిసి ఎ పి ఎం లు డి పి ఎం లు స్వయం సహాయక సంఘాల మహిళలతో మహాలక్ష్మి పథకం అమలు ప్రభుత్వ సంక్షేమ పథకాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు ద్వారా రాష్ట్రంలోని మహిళలకు దాదాపు 10 వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని రాష్ట్రంలోని ఏ ప్రాంతం నుండి ఏ ప్రాంతానికైనా ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలకు నగదు పొదుపు జరుగుతుంని తద్వారా ఆ నగదును కుటుంబ పోషణ నిమిత్తం వినియోగించవచ్చని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు పథకంలో మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ మహిళల పేరిట పథకం అమలు చేయడం జరుగుతుందని గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలో స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వామ్యులను చేస్తూ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారని తద్వారా ప్రభుత్వ పాఠశాలలలో దాదాపు 5 వేల మంది విద్యార్థుల సంఖ్య పెరిగిందని అభినందించారు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ప్రహరీ గోడ వంటశాల త్రాగునీరు అదనపు గదులు ఇతరత్రా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు గుణాత్మక విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభం రోజున స్వయం సహాయక సంఘాల మహిళలచే తయారు చేయబడిన ఏకరూప దుస్తులను సకాలంలో విద్యార్థులకు అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని విద్య వైద్య రంగాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా 16 బస్సులు వస్తున్నాయని ఆర్ టి సి సంస్థకు లీజ్ కి ఇవ్వడం ద్వారా అదనపు ఆదాయం చేకూరుతుందని జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చేపట్టిన ఇందిరా మహిళ శక్తి భవన్ నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని రాష్ట్రంలో ప్రథమంగా నిర్మాణం పూర్తి చేయబడి ప్రారంభానికి సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఈ భవన్ లో స్వయం సహాయక సంఘాల సభ్యులు సమావేశాలు నిర్వహించుకోవచ్చు అని శిక్షణ తరగతులు ఏర్పాటు చేసుకోవచ్చని మహిళల సంక్షేమం దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని అన్నారు మహిళను కుటుంబ పెద్దగా నిర్ధారించి అన్ని ప్రభుత్వ పథకాలను అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రేషన్ కార్డులను మహిళల పేరిట జారీచేసి చౌక ధరల దుకాణాల ద్వారా సన్నబియ్యం అందించడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాలు అన్ని వ్యాపార రంగాలలో అభివృద్ధి చెందే దిశగా బ్యాంకు లింకేజీ ద్వారా వడ్డీ లేని రుణాలను అందించడం జరుగుతుందని మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ మహాలక్ష్మి ఉచిత బస్ సౌకర్యం కల్పించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు జన్నారం మండల కేంద్రానికి చెందిన స్వయం సహాయక సంఘం మహిళా సభ్యురాలు వరలక్ష్మి మాట్లాడుతూ తాను గతంలో ఎక్కడికైనా వెళ్లాలి అంటే డబ్బుల గురించి ఇబ్బందులు పడాల్సి వచ్చేదని, ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా అందించిన ఉచిత బస్సు ప్రయాణంతో జిల్లా కేంద్రానికి బంధువుల ఇండ్లకు పనుల నిమిత్తం వెళ్లేందుకు ఆధార్ కార్డు తీసుకొని వెళ్లడంతో ప్రయాణ ఖర్చులు ఆదా అవుతున్నాయని తెలిపారు జైపూర్ మండల కేంద్రానికి చెందిన స్వయం సహాయక సంఘం సభ్యురాలు మాట్లాడుతూ మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ద్వారా తనకు సంవత్సరానికి దాదాపు 40 వేల రూపాయలు మిగులుతున్నాయని రోజువారి పనిమీద తమ గ్రామం నుండి మంచిర్యాలకు వెళ్లాలంటే 100 రూపాయలు ఖర్చు అయ్యేదని, నెలలో 20 సార్లకు పైగా ప్రయాణం చేయవలసి ఉంటుందని తెలిపారు. తద్వారా నెలకు 2 వేల రూపాయల చొప్పున ఆదా అవుతుందని పని నిమిత్తంతో పాటు బంధువుల ఇండ్లకు దేవాలయాలకు సంతోషంగా వెళుతున్నానని ఉచిత బస్సు ప్రయాణం ద్వారా పొదుపు అయిన డబ్బులను కుటుంబ అవసరాలకు వినియోగించుకోవడంతో పాటు సంఘంలో పొదుపు పెంపొందించుకుంటున్నానని తెలిపారు. బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామానికి చెందిన లత ప్రభుత్వం చేపట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా తాను ఇప్పటివరకు 20 వేల రూపాయల వరకు లబ్ధి పొందానని శుభకార్యాలకు షాపింగ్ కు దేవాలయాలకు పిల్లల ఆసుపత్రులకు బంధువుల కార్యక్రమాలకు వెళ్లేందుకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. మహిళ సంఘాలకు ప్రభుత్వం ఆర్థిక చేయూతతో పాటు వివిధ వ్యాపార రంగాలలో అందిస్తున్న ప్రోత్సాహంతో వ్యాపార రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరుగుతుందని తద్వారా మరింత అభివృద్ధికి సాధ్యమవుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక భారాన్ని తగ్గించిన మహాలక్ష్మి పథకం

-మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్

-మంథని బస్ స్టేషన్ లో మహాలక్ష్మి పథకం సంబరాలు

మంథని ప్రతినిధి, నేషనలిస్ట్ వాయిస్, మార్చి

మహాలక్ష్మి అమలు తరువాత ఆర్టీసీ బస్సుల్లో మహిళా ప్రయాణికుల సంఖ్య అనూహ్యంగా పెరిగి మహిళల ఆర్థిక భారాన్ని తగ్గించిందని, ప్రయాణ స్వేచ్ఛను కల్పించిందని మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అన్నారు. టిజిఎస్ ఆర్టీసీ లో మహాలక్ష్మి పథకం ప్రారంభించినప్పటి నుండి 290 కోట్ల మహిళా ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి పదివేల కోట్లు ఆదా చేసుకున్న సందర్భంగా మంథని బస్టాండ్ ఆవరణలో డిపో మేనేజర్ వి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో మహాలక్ష్మి పథకం సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ హాజరయ్యి మాట్లాడుతూ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా ఉచిత బస్సు సౌకర్యాన్ని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చేర్చి మహిళలకు ఎంతో ఆర్థికంగా లబ్ధి చేకూరే విధంగా చేశారని ఈ పథకం ద్వారా ఇప్పటివరకు ప్రభుత్వం ఆర్టీసీకి 10,000 కోట్ల రూపాయలు చెల్లించిందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ప్రతిరోజు ఆర్టీసీ బస్సులో ప్రయాణించే మహిళా ప్రయాణికులను గుర్తించి వారికి సన్మాన కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, ఆర్టిఏ మేంబర్ మంథని సురేష్, విద్యుత్ నియంత్రణ మండలి సభ్యుడు శశభూషణ్ కాచే, మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐలి ప్రసాద్, 13వ వార్డు కౌన్సిలర్ ఎల్లంకి వంశీధర్, నాలుగో వార్డ్ కౌన్సిలర్ స్రవంతి, పదో వార్డ్ కౌన్సిలర్ పెంటరి రాజు, ఆర్టీసీ సిబ్బంది అధిక సంఖ్యలో ప్రయాణికులు పాల్గొన్నారు.




# హిందూ సమ్మేళన ఉప మండల కమిటీ అధ్యక్షులుగా కాటం నర్సింహారెడ్డి

పెగడపల్లి (ధర్మపురి) : నేషనలిస్ట్ వాయిస్ మార్చి 31 :

హిందూ సమ్మేళన పెగడపల్లి ఉప మండల కమిటీ ఎన్నికలను రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పెగడపల్లి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. ఉప మండల కమిటీ అధ్యక్షులుగా పెగడపల్లి మండల కేంద్రానికి చెందిన కాటం నరసింహారెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో నిర్వహించే హిందూ సమ్మేళనం గురించి పెగడపల్లి మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు రాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో హిందు బంధువులు మంగళవారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో హిందూ సమ్మేళన పెగడపల్లి ఉప మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కాటం నరసింహ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పాలోజి శ్రీరామ్ చారి, గౌరవాధ్యక్షులుగా మాసూరి పార్థసారథి, ఉపాధ్యక్షులుగా తడగొండ అంజయ్య, చేపూరి సతీష్, మేక మల్లారెడ్డి, చింతల అంజయ్య, గంగుల లక్ష్మీ – కొమురెల్లి, మేక తిరుపతి రెడ్డి , కోశాధికారిగా సిరిపురం రవిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఒరుగల రాజేశం, సోమిరెడ్డి తిరుమల రెడ్డి, ఉయ్యాల సత్తయ్య, గొల్లపల్లి రామచంద్రం, ఉల్లెందుల రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# మహాలక్ష్మి స్కీం పై మహిళలకు అవగాహన కల్పించాలి: కుసుమ

నేషనలిస్ట్ వాయిస్ సూర్యాపేట జిల్లా:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మహాలక్ష్మి స్కీం పై మహిళలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని కోదాడ మున్సిపల్ చైర్పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం ,వైస్ చైర్ పర్సన్ దేవరపల్లి నాగమల్లేశ్వరి ,డిపో మేనేజర్ శ్రీనివాస్ అన్నారు మంగళవారం పట్టణంలోని ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ లో మహాలక్ష్మి స్కీంపై మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిలుగా పాల్గొని మహిళా ప్రయాణికులను సాల్వలతో ఘనంగా సన్మానించారు అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి స్కీం ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు ప్రయాణించటం వలన ఏపీఎస్ఆర్టీసీ సంస్థకు పదివేల 12 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి స్కీం ప్రవేశపెట్టిన నాటి నుండి 290 కోట్ల మంది మహిళాలు పల్లె వెలుగు బస్సులలో ప్రయాణికులు ప్రయాణించారని తెలిపారు ఈ స్కీమును ప్రతి మహిళ సద్వినియోగం చేసుకొని ఆర్టీసీ సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు అనంతరం ముఖ్య అతిథులను డిఎం శ్రీనివాస్ సన్మానించారు ఈ కార్యక్రమంలో కోదాడ డిపో అసిస్టెంట్ మేనేజర్ నాగేశ్వరి ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లు తదితరులు పాల్గొన్నారు



# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి:

**కమాన్ పూర్ నేషనలిస్ట్ వాయిస్ మార్చి 31.**

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆర్జీ–త్రీ ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, ఎపిఎ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావు, ఇంచార్జ్ సేవా అధ్యక్షురాలు వెంకటలక్ష్మి నాగేశ్వరరావు అన్నారు. రామగుండం–3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక కమ్యూనిటీ హాలు నందు నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన రామగుండం –3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, ఇంచార్జ్ సేవా అధ్యక్షురాలు వెంకటలక్ష్మి జ్యోతి ప్రజ్వలన గావించి వేడుకలను ఘనంగా ప్రారంభించారు.అనంతరం అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, వారిని ఆదర్శంగా తీసుకుని మన పిల్లలను కూడా ప్రోత్సహించాలని సూచించారు. మహిళతోనే మానవ మనుగడ అని, మహిళ సహకారం లేకపోతే ప్రగతి శూన్యం, భూమాతను మించి భారం మోస్తూ, సృష్టికి మూలాధారమైన స్త్రీ మూర్తులని అన్నారు. భార్యగా కుటుంబ బాధ్యతలను నిర్వహిస్తూనే, ఉద్యోగినిగా సేవలం దిస్తున్న మహిళలను అభినందిం చారు. మహిళలు అన్ని రంగాల్లో ధైర్యంతో, చాకచక్యంతో ముందుకెళ్లాలని కోరారు. సింగరేణి సంస్థ మహిళా సాధికారత కోసం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువత కోసం నిర్వహిస్తున్న టైలరింగ్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, లాంటి నైపుణాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు మెరుగుపర చుకోవాలని అన్నారు. తదుపరి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్ర మాలలో సేవా సభ్యులు, సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలు జానపద, సినీ గీతాలతో చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ



ఆకట్టుకు న్నాయి.అనంతరం వివిధ ఆటల పోటీలు, క్విజ్ పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతి ప్రధానం చేశారు. అలాగే వివిధ విభాగాల్లో పని చేస్తున్న మహిళా ఉద్యోగులను సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం. రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ఉపాఅధ్యక్షుడు బి.టి.మురళీ కృష్ణ, ఇంచార్జ్ పర్సనల్ విభాగాధిపతి వి.సునీల్ ప్రసాద్, కోఆర్డినేటింగ్ ఆఫీసర్ పి.రాజేశం, సేవా కార్యదర్శి ఆర్.ఉమాదేవి, సంయుక్త కార్యదర్శి బి.అరుణ, మహిళా ఉద్యోగులు, సేవా సభ్యులు, లేడీస్ క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

–

# రోడ్డు భద్రత వాహనదారులు పాటించాలి

**కమాన్ పూర్ నేషనలిస్ట్ వాయిస్ మార్చి31.**

రోడ్డు భద్రత వాహనదారులు పాటించాలి అని కమాన్ పూర్ ఏ ఎస్ ఐ బాలాజీ నాయక్ అన్నారు."అరైవ్ – అలైవ్ " ఫేజ్––3లో భాగంగా పలు వాహనచోదకులకు మంగళవారం కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద అవగాహన కల్పించారు.రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించేందుకు నిర్వహిస్తున్న "అరైవ్ – అలైవ్" మూడో దశ కార్యక్రమంలో భాగంగా, కమాన్ పూర్ పోలీస్ ఆధ్వర్యంలో మంగళవారం ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతను ఉద్దేశించి ప్రసంగించారు.మాట్లాడుతూ, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, అధిక ప్రయాణికులను ఎక్కించకూడదని, వేగ పరిమితులను పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ద్విచక్ర వాహనాలు నడిపినప్పుడు హెల్మెట్ ఫోర్ వీల్స్ నడిపినప్పుడు సీట్‌బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, పాదచారులకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల వల్ల కలిగే నష్టాలను వివరించి, సురక్షిత డ్రైవింగ్ అలవాట్లు అలవరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది జంగిలి రమేష్, దాసి సతీష్, రమీజ్, పసియోద్దీన్ పాల్గొన్నారు.







# సీఎం ఓ ఐ కమిటీ సభ్యులతో సి అండ్ ఎండి సమావేశం.

**కమాన్ పూర్ నేషనలిస్ట్ వాయిస్ మార్చి 31.**

మంగళవారం రోజున మన గౌరవ సిడ ఎండి మరియు డైరెక్టర్ ఓపి, డైరెక్ట , డైరెక్టర్ తో సింగరేణి భవన్ లో సీఎం ఓ ఐ కమిటీ సభ్యులతో సమావేశం జరిగినది.ఇట్టి సమావేశములోసీఎం ఓ ఏ ఐ కమిటీ అభ్యర్థన మేరకు, ఈ క్రింది సమస్యల పై సి అండ్ ఎండి తమ నిర్ణయం తెలియజేశారు..... పే అప్–గ్రేడేషన్ గురించి స్టడీ చేయడం కొరకు కమిటీని ఏర్పాటు చేసి త్వరలో సిఐఎల్ కు పంపించ దానికి ఆదేశించారు..... పి ఆర్ పి బకాయిలు చెల్లించుట గురించి ముఖ్యమంత్రి కార్యాలయంలోని కార్యదర్శి ని త్వరలో కలిసి చెల్లింపులు త్వరగా అయ్యేటట్లు చూస్తానని తెలియ జేశారు...... మిగిలిన ఇతర సమస్యలను పరిష్కరించ దానికి త్వరలో స్ట్రక్చర్స్ మీటింగ్ నిర్వహించి చర్చించి పరిష్కరిస్తామని తెలియజేశారు...... ఈ సమావేశములో సీఎం ఓ ఏ ఐ ఎస్సీసీఎల్ బిఈసి ప్రసిడెంట్ శ్రీ. టి.లక్ష్మిపతి గౌడ్ గారు, ప్రధాన కార్యదర్శి. శ్రీ పెద్ది నరసింహులు సంయుక్త ప్రధాన కార్యదర్శి, రాజగోపాల్ , కోశాధికారి, నరేష్, లిఆర్ జి –1, ఏరియా కార్యదర్శి శ్రీ కోల మల్లేశం ఆర్ జి త్రీ ఏరియా ప్రసిడెంట్ కోల శ్రీనివాస్ భూపాలపల్లి ఏరియా ప్రెసిడెంట్, నజీర్ మణుగూరు ఏరియా కార్యదశి మదన్నాయక్ ఎల్లందు ఏరియా ప్రెసిడెంట్ శివ , స్టాఫ్ ఏరియా ప్రెసిడెంట్, పంతుల , ఏరియా ప్రెసిడెంట్ కె.వి. రెడ్డి మందమరి ఏరియా ప్రెసిడెంట్ రమేష్ బెల్లంపల్లి ఏరియా సంయుక్త కోశాధికారి మురళీ పాల్గొన్నారు.... ఈ సందర్భంగా సిడ ఎండి కి, అందరూ





డైరెక్టర్ లకు మరియు జీఎం సి డి ఎన్ కు హృదయపూర్వక ధన్యవాదములు మరియు కృతజ్ఞతలు తెలియజేసినారు...

# క్షయ నివారణ లో సేవలు అభినందనీయం

## జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

**జగిత్యాల ప్రతినిధి : నేషనలిస్ట్ వాయిస్ మార్చి 31 ::**

క్షయ నివారణలో జగిత్యాల జిల్లా రాష్ట్రంలో మూడో స్థానం సాధించటం అభినందనీయమని కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. జిల్లా వైద్యాధికారి జి.సుజాత, జిల్లా క్షయ నివారణ అధికారి డా.ఎన్ శ్రీనివాస్ లకు మంగళవారం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అవార్డు అందజేసి, అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం డి పి ఓ రవీందర్, హెల్త్ సూపర్వైజర్ మంకిడి శ్రీనివాస్, ఎస్ టి ఎస్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.




# మహిళల సాధికారతకు దోహదం చేస్తున్న మహాలక్ష్మి పథకం






## కరీంనగర్ జిల్లాలో ఉచిత బస్సు ప్రయాణంతో కోట్ల రూపాయల ఆదా

## జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్ మార్చి 31**

**(నేషనలిస్ట్ వాయిస్)**

కరీంనగర్ జిల్లాలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించే మహాలక్ష్మి పథకం విజయవంతంగా అమలవుతోందని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. ఈ పథకం మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతూ వారి జీవితాల్లో మార్పు తీసుకువస్తోందన్నారు. కరీంనగర్ బస్టాండ్‌లో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటివరకు జిల్లాలో 6.91 కోట్ల మహిళలు ఉచితంగా ప్రయాణించి సుమారు 308.84 కోట్ల రూపాయల ప్రయాణ ఖర్చును ఆదా చేసుకున్నారని చెప్పారు. ఈ సౌకర్యంతో మహిళలు ఉపాధి, విద్య, వైద్యం వంటి అవస రాలకు సులభంగా ప్రయాణిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో పథకంపై మరింత అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని సూచించిన ఆమె, మహాలక్ష్మి పథకం మహిళల సాధికా రతకు బలమైన వేదికగా నిలుస్తోందని అన్నారు. కుటుంబ అవసరాలు, ఉద్యో గాలు, విద్య, పర్యటనలు వంటి అనేక అవసరాలకు ఈ పథకాన్ని మహిళలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు మహిళా ప్రయాణికులను సన్మానించారు. పథకం ద్వారా నెలకు గణనీయమైన మొత్తాన్ని ఆదా చేసుకుంటున్నామని పలువురు మహిళలు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, కార్మికులు, గర్భిణీలు, స్వయం ఉపాధి పొందుతున్న మహి ళలకు ఈ పథకం ఎంతో ఉపయో గకరంగా మారిందని అభిప్రాయ పడ్డారు.మహిళల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం, వారి ఆర్థిక స్థితి మెరుగుప రచడంలో కీలక పాత్ర పోషిస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్ ఏం, డిఏం తదితరులు పాల్గొన్నారు

# పాత్రికేయునికి సన్మానం.

**కమాన్ పూర్ నేషనలిస్ట్ వాయిస్ మార్చి 31.**

కమాన్ పూర్ మండల సీనియర్ పాత్రికేయుడు జబ్బార్ ఖాన్ ను రామగిరి మండలం బేగంపేట వద్ద కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు బండారి సదానందం, కన్నాల సర్పంచ్ గుడిసె గట్టయ్య మంగళవారం సన్మానించారు. ఇటీవల జబ్బార్ ఖాన్ కు తార ఆర్ట్స్ అకాడమీ వారు ఉగాది పురస్కారాలు అవార్డు అందజేయడం జరిగింది. దీంతో జబ్బార్ ఖాన్ ను అభినందిస్తూ శాలువాతో సత్కరించారు.



# మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదు

## జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల ప్రతినిధి : నేషనలిస్ట్ వాయిస్ మార్చి 31:**

మద్యం సేవించి వాహనాలు నడిపే జైలు శిక్ష తప్పదని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మంగళవారం తెలిపారు. మద్యం సేవించి నిర్లక్ష్యంగా కారు నడిపి ఒక నిరపరాధి ప్రాణం తీసిన కేసులో నిందితుడికి పది సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు ఐదు వేల రూపాయల జరిమానా విధిస్తూ ఒకటవ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి నారాయణ మంగళవారం కీలక తీర్పు వెలువరించారు.వివరాల్లోకి వెళ్తే... ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కుంటాల భీరయ్య (40), 02-02-2013 న సాయంత్రం సుమారు 8.50 గంటల సమయంలో బీడీలు కొనుగోలు చేసేందుకు జాతీయ రహదారి (ఎన్ హెచ్-61) పక్కన నడుచుకుంటూ వెళ్తుండగా, రాయపట్నం వైపు నుండి ధర్మపురి వైపు వేగంగా వస్తున్న మారుతి సుజుకి వ్యాగనార్ కారు (నంబర్: ఎపి 01పి 6161) వెనుక నుండి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో భీరయ్య తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదం అనంతరం కారు డ్రైవర్ అక్కడి నుండి పారిపోవడానికి ప్రయత్నించగా, సంఘటనను గమనించిన స్థానికులు వెంటాడి కొద్దిదూరంలో కారును ఆపి పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో నిందితుడు వనం అంజయ్య (53), మంచిర్యాల జిల్లా తిలక్ నగర్ నివాసి అని గుర్తించారు. ఈ ఘటనపై మృతుడి బావ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ధర్మపురి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయగా, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కోటేశ్వర్ కేసును దర్యాప్తు చేసి, నిందితుడి రక్త నమూనాలను ఫోరెన్సిక్ పరీక్షలకు పంపించారు. పరీక్షల్లో నిందితుడు మద్యం సేవించినట్లు నిర్ధారణ కావడంతో పాటు సాక్ష్యాలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి నారాయణ నిందితుడిని దోషిగా తేల్చి పై విధంగా శిక్ష విధించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ... మద్యం సేవించి వాహనం నడపడం అనేది కేవలం ట్రాఫిక్ నియమాల ఉల్లంఘన మాత్రమే కాకుండా ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీసే అత్యంత ప్రమాదకరమైన చర్య అని పేర్కొన్నారు. మద్యం మత్తులో వాహనం నడిపే వ్యక్తులు తమ ప్రాణాలతో పాటు ఇతర నిరపరాధుల ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేస్తారని తెలిపారు. ఇలాంటి ఘటనల్లో నిందితులకు చట్టపరంగా కఠినమైన శిక్షలు విధించబడతాయని, జైలు శిక్షతో పాటు జరిమానాలు కూడా తప్పవని హెచ్చరించారు. కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కోటేశ్వర్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నర్సయ్య, సిఎంఎస్ ఎస్.ఐ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ శ్రీధర్, సిఎంఎస్ కానిస్టేబుల్‌లు రాజు, కిరణ్ కుమార్‌లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# చామనపల్లి హత్య కేసులో 15 మందికి యావజ్జీవ కారాగార శిక్ష

## -- జిల్లా ప్రధాన న్యాయస్థానం సంచలన తీర్పు

**కరీంనగర్ రూరల్ మండలం 31(నేషనలిస్ట్ వాయిస్)**

పోలీస్ స్టేషన్ పరిధిలోని చామనపల్లి గ్రామంలో జరిగిన బోజ్జ తిరుపతి హత్య కేసులో జిల్లా ప్రధాన సెషన్స్ కోర్టు సంచలన తీర్పు వెలువరిం చింది. ఈ కేసులో నిందితులైన 15 మందికి యావజ్జీవ కారాగార శిక్షతో పాటు తలో రూ.1,500 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ప్రకటించారు. 2019 ఏప్రిల్ 19న గ్రామ పొలిమేరలో ఈ హత్య జరి గింది. మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడైన తిరుపతిని సభ్యత్వం వివాదంతో కక్ష పెంచుకున్న నింది తులు పథకం ప్రకారం దాడి చేసి హత్య చేసినట్లు దర్యాప్తులో తేలింది. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, శాస్త్రీయ ఆధారాలు, సాక్ష్యాలను సమర్పిస్తూ దర్యాప్తు పూర్తి చేశారు. ఈ కేసు విచారణలో పోలీసులు, ప్రజా అభియోగాధికారి సమన్వయంతో పనిచేసి నిందితులకు శిక్ష పడేలా కీలక పాత్ర పోషించారు. పోలీసుల కృషిని సీపీ అభినందించారు.



# ప్రజా పాలనా - ప్రగతి పణాళిక గ్రామసభలను పారదర్శకంగా నిర్వహించాలి

## పెగడపల్లి ఎంపీడీఓ శశి కుమార్ రెడ్డి

**పెగడపల్లి ధర్మపురి : నేషనలిస్ట్ వాయిస్ మార్చి 31:**

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మక చేపట్టిన శిప్రభుత్వ ప్లాగ్ షిప్ ప్రోగ్రమ్‌రి "ప్రజా పాలనా -- ప్రగతి ప్రణాళిక" 99రోజుల కార్యక్రమములో భాగముగా గురువారం జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఈ గ్రామసభల్లో గ్రామ సభల నిర్వహించబడునని పెగడపల్లి ఎంపీడీఓ శశి కుమార్ రెడ్డి మంగళవారం తెలిపారు. గ్రామ సభలను పారదర్శకంగా నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులను ఎంపీడీఓ ఆదేశించారు. ఈ గ్రామ సభల్లో ప్రభుత్వ సంక్షేమ పథకములకు సంబందించి 2024 - 2025 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ శాఖ ద్వారా రైతు బరోసా, రైతు భీమ, రైతు రుణ మాఫీ, ప్రభుత్వ ఇతర సంక్షేమ పథకాలు,వైద్య శాఖ ద్వారా ఎంసిఎచ్ కిట్స్, ప్రభుత్వ ఇతర సంక్షేమ పథకాలు,రెవెన్యూ శాఖ ద్వారా కొత్త రేషన్ కార్డులు, కల్యాణ లక్ష్మి, షాదీ ముభారక్, ప్రభుత్వ ఇతర సంక్షేమ పథకాలు,సివిల్ సప్లై శాఖ ద్వారా మహాలక్ష్మి ఎల్పిజి గ్యాస్ సిలెండర్ సబ్సిడీ, ప్రభుత్వ ఇతర సంక్షేమ పథకాలు,గృహ నిర్మాణ శాఖ ద్వారా ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ ఇతర సంక్షేమ పథకాలు,విద్యుత్ శాఖ ద్వారా గృహ జ్యోతి -- 200 యూనిట్ల ఉచిత విధ్యుత్ వివరములు, ప్రభుత్వ ఇతర సంక్షేమ పథకాలు, ఐకెపి ద్వారా సన్నవడ్ల బోనస్ పథకము మొదలైన అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తమ శాఖల ద్వారా లబ్దిపొందిన వారి యొక్క వివరములను గ్రామసభలలో తెలియజేస్తారని, కావున మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో గ్రామ సభలలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి. శశి కుమార్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.

# ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులు స్వామి వారిని దర్శించుకునేలా చూడాలి.





## చిన్న హనుమాన్ జయంతికి 914 మంది సిబ్బందితో పటిష్ట భద్రత

## సీసీ కెమెరాలు ద్వారా నిరంతర పర్యవేక్షణ

## జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్.

**జగిత్యాల ప్రతినిధి : నేషనలిస్ట్ వాయిస్ మార్చి**

జగిత్యాల జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు వద్ద చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులు ప్రశాం తమైన ఆధ్యాత్మిక వాతావరణంలో స్వామి వారిని దర్శించుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మంగళవారం తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా 914 మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బందోబస్తును 5 సెక్టార్లుగా విభజించి, 3 షిఫ్టుల విధానంలో పోలీసు సిబ్బందికి విధులు కేటాయించినట్లు వెల్లడించారు. జయంతి సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని,



ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించాలని సూచించారు. ఏదైనా సమస్య ఎదురైతే జిల్లా పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సుదూర ప్రాంతాల నుంచి స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు పోలీస్ సిబ్బంది ఓపికతో సలహాలు, సూచనలు ఇస్తూ విధులు నిర్వర్తి ంచాలని, ఎక్కడ కూడా అసౌకర్యం కలగకుండా అందరూ సమన్వయంతో విధులు నిర్వహిస్తూ జయంతి ఉత్సవా లను విజయవంతం చేయాలన్నారు. ముఖ్యంగా దేవస్థానం, మాల విరమణ వద్ద విధుల్లో ఉన్న సిబ్బంది అప్ర మత్తంగా ఉండి భక్తులు క్యూ లైన్ పాటించేలా చూడాలని,బ క్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా 24 గంటలు పోలీస్ నిఘా ఉంచాలని ప్రతి ఒక్క భక్తుడు ప్రశాంతమైన వాతావ రణంలో ఆంజనేయ స్వామిని దర్శిం చుకుని క్షేమంగా తిరిగి వెళ్లేవిధంగా ప్రతి పోలీస్ బాధ్యతగా విధులు నిర్వర్తిం చాలన్నారు. పార్కింగ్, ట్రాఫిక్ నియం త్రణకు ప్రత్యేక చర్యలు: ఈ సంవ త్సరం భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున భారీ సంఖ్యలో వచ్చే వాహ నాలను క్రమ పద్ధతిలో పార్కింగ్ చేసేలా చూడాలని,ట్రాఫిక్ ,పార్కింగ్ ప్రదేశాల్లో విధుల్లో ఉన్న సిబ్బంది ట్రాఫిక్ జామ్ అవకుండా నియంత్రణ చేయాలన్నారు. రాత్రి వేళలో ప్రమాదాలు జరగకుండా స్టాపర్స్, కోన్స్, స్టిక్కర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హనుమాన్ జయ ంతి సందర్భంగా కాలి నడకన వచ్చే భక్తులు రోడ్డుపైన వెళ్ళే వాహనాలు గమనిస్తూ నడవాలి హనుమాన్ దీక్ష తీసుకున్న దీక్షపరులు కాలినడకన కొండగట్టుకు వచ్చే సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రేడియం స్టికర్స్ ను వారి బ్యాగులకు, జెండా కు అంటించడం జరిగిందని, రోడ్డు కు ఇరువైపులా నడుస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలని వాహనాలను గమనిస్తూ తమ యొక్క గమ్యస్థానానికి చేరుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి లు వెంకటరమణ, రఘు చందర్, రాములు, వెంకటరమణ, ఎస్ బి ఇన్స్పెక్టర్ అరిఫ్ అలీ ఖాన్, సి.ఐ లు రవి, రామ్ నరసింహారెడ్డి, సురేష్ ,అనిల్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సైదులు, కిరణ్ కుమార్, వేణు వివిధ జిల్లాలకు చెందిన సి.ఐలు, ఎస్.ఐ లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కాటాకు గూడెం మహిపాల్ రెడ్డి వార్నింగ్



## -స్థాయి తెలుసుకోమని హెచ్చరిక

**పటాన్చెరు, మార్చి 31, నేషనలిస్ట్ వాయిస్:**

కాంగ్రెస్ నాయకుడు కాటా శ్రీనివాస్ గౌడ్ తనపై, మాజీ మంత్రి హరీష్ రావుపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తూ పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తీవ్రస్థాయిలో స్పందించారు. మంగళవారం పటాన్‌చెరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హరీష్ రావు వంటి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నాయకుడిపై, మూడు సార్లు ప్రజల మద్దతుతో గెలిచిన తనపై విమర్శలు చేయడానికి కాటా శ్రీనివాస్ గౌడ్‌కు స్థాయి లేదని మండిపడ్డారు. ఇటీవలి మున్సిపల్ ఎన్నికల్లో నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గట్టి తీర్పు ఇచ్చినా ఆయన తీరులో మార్పు రాకపోవడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలపై విమర్శలు చేస్తూ, ఎన్నికల సమయంలో బీ-ఫామ్‌లు అమ్ముకోవడం, అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీలలో ఏజెంట్లను పెట్టుకుని బిల్డర్లు, పారిశ్రామికవేత్తల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పటాన్‌చెరు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని డబ్బులకు విక్రయించారనే ఆరోపణలు పార్టీ కార్యకర్తల నుంచే వస్తున్నాయని తెలిపారు.జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ కూతురు వివాహం పేరుతో బిల్డర్లను బెదిరించి డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలు నిజమా కాదా చెప్పాలని ప్రశ్నించారు. అదే విధంగా, మంత్రి ఒత్తిడితో అధికారులను ఉపయోగించి తన సోదరుడిని అక్రమ మైనింగ్ కేసులో ఇరికించారని ఆరోపించారు. మైనింగ్ కేసు విషయంలో మాట్లాడుతూ, కోర్టు ఆదేశించిన రీ సర్వేను నిర్వహించకుండా అధికారులు అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు. గతంలో కేటాయించిన భూములపై వివాదం ఉన్నప్పటికీ, తప్పుడు కేసులు నమోదు చేసి భారీ జరిమానాలు విధించారని అన్నారు. భూకబ్జా ఆరోపణలను పూర్తిగా ఖండిస్తూ, పోచారం సర్వే నంబర్ 62లో తమ కుటుంబం భూమి కబ్జా చేసిందనే ఆరోపణలు అసత్యమని స్పష్టం చేశారు. ఆ భూముల చరిత్రను వివరించి, నిజాలు నిర్ధారించకుండా ఆరోపణలు చేయడం తగదన్నారు. ఒక గజం భూమి కబ్జా



చేశానని నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధమని సవాలు విసిరారు. కాటా శ్రీనివాస్ గౌడ్ వ్యక్తిగత జీవితం, కుటుంబ వ్యవహారాలపై కూడా విమర్శలు గుప్పిస్తూ, కుటుంబ సభ్యులకు న్యాయం చేయని వ్యక్తి ప్రజల గురించి మాట్లాడడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. అవాస్తవ ఆరోపణలు మానుకుని, ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. ఇకపై నిరాధార ఆరోపణలు చేస్తే గట్టి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కోవూరు సంగమేశ్వర్

**సదాశివపేట, మార్చి 31, నేషనలిస్ట్ వాయిస్:**


తెలంగాణ రాష్ట్ర బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కోవూరు సంగమేశ్వర్ ను రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కోవూరు సంగమేశ్వర్ మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రెండవసారి అవకాశం రావడం తాను అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. రాష్ట్రంలో బీజేపీని మరింత బలోపేతంగా చేయడానికి కృషి చేస్తానని, తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర బీజేపీ పార్టీ పెద్దలు ఎంపీ రఘునందన్ రావు, మాజీ ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, పార్టీ కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి తిరుమల్ గౌడ్, కాంగ్రెస్ నేతలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 31, నేషనలిస్ట్ వాయిస్:**

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రానికి చెందిన రాకేష్-లేఖన (పూజ)ల వివాహానికి దోమకొండ నాయకులు మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్, మాజీ ఎంపీటీసీ నల్లపు శ్రీనివాస్, మాజీ కోఆప్షన్ సభ్యులు షమ్మీ, మాజీ ఎంపీటీసీ శంకర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. దోమకొండ లోని పైడిమర్రి ఫంక్షన్ హాల్లో వారి వివాహం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో దోమకొండ శంకర్, అబ్బయ్య, లింగం, భోలేశ్వర్, రిపోర్టర్ రాములుతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



# వరుస సినిమాలో ప్రభాస్ బిజీ




ప్రస్తుతం స్టార్ హీరోలు ఏడాదికి ఒక సినిమాని రిలీజ్ చేయడానికే భారీగా శ్రమిస్తున్న సమయంలో, పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మాత్రం తన పని తీరుతో ఏకకాలంలో మూడు భారీ ప్రాజెక్టులను నిర్వహిస్తూ చిత్రపరిశ్రమలో చర్చనీయాంశంగా మారారు. ప్రస్తుతం ప్రభాస్ 'స్పిరిట్', 'ఫౌజీ', 'కల్కి 2' వంటి మూడు భారీ బ్జడెట్ చిత్రాల్లో నటిస్తున్నారు. ఈ మూడు సినిమాలు భిన్నమైన కథాంశాలు, వేర్వేరు పాత్రలతో తెరకెక్కుతున్నాయి. అలాంటి పరిస్థితుల్లో ఒకేసారి షూటింగ్‌లలో పాల్గొనడం పెద్ద సవాలే. రెండు మూడు నెలలుగా 'ఫౌజీ', 'స్పిరిట్' షూటింగ్‌లలో నిరంతరం పాల్గొంటున్న ప్రభాస్, ఇప్పుడు 'కల్కి 2' షూటింగ్‌కు కూడా రెడీ అవుతున్నారు. ఇప్పటివరకు ఆయన లేకుండా తీసిన సన్నివేశాలను పూర్తి చేసిన దర్శకుడు నాగ్ అశ్విన్, ఇక నుంచి ప్రభాస్‌తో కూడిన షూటింగ్‌ను ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు.మూడు సినిమాలు ఒకేసారి చేయడం వల్ల ప్రభాస్ షెడ్యూల్ మరింత బిజీగా మారనుంది. రాత్రింబవళ్లు షూటింగ్‌లతో గడపాల్సి వస్తోంది. ప్రతి సినిమాలో వేర్వేరు లుక్స్, బాడీ లాంగ్వేజ్ అవసరం కావడంతో పాత్రల మధ్య తేడాను కచ్చితంగా చూపించాల్సిన బాధ్యత కూడా ఉంది. ప్రభాస్ పనితీరు ఆయన ప్రొఫెషనల్ కమిట్‌మెంట్‌ను స్పష్టంగా చూపిస్తోంది. గతంలో కూడా 'సలార్', 'కల్కి 2898', 'ఆదిపురుష్' వంటి సినిమాలను ఒకేసారి బ్యాలెన్స్ చేసిన అనుభవం ఆయనకు ఉంది. అయితే ఇప్పుడు పరిస్థితులు మరింత కఠినంగా ఉండటంతో ఆయనపై ఒత్తిడి కూడా పెరిగింది. ప్రస్తుతం పాన్ ఇండియా స్థాయిలో ఉన్న చాలా మంది స్టార్ హీరోలు ఒకేసారి ఒక్క ప్రాజెక్ట్‌పైనే దృష్టి సారిస్తుంటే, ప్రభాస్ మాత్రం తన పని వేగంతో అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

# కథనార్‌తో మళ్లీ బలమైన పాత్రలో అనుష్క

## ట్రైలర్ విడుదల చేసిన చిత్రబృందం




ద

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి 'బాహుబలి' తర్వాత సినిమాల ఎంపికలో జాగ్రత్తగా ముందుకు సాగుతున్న సంగతి తెలిసిందే. అడపాదడపా సినిమాలు చేస్తూ వస్తున్న ఆమె ఇటీవల 'ఘాటీ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చినా ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. అయితే ఇప్పుడు భారీ అంచనాల మధ్య మలయాళంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ మూవీ 'కథనార్'తో మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.శ్రీ గోకులం మూవీస్ బ్యానర్‌పై గోకులం గోపాలన్ నిర్మాణంలో, దర్శకుడు రోజిన్ థామస్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో అనుష్కతో పాటు జయసూర్య, ప్రభుదేవ , సనూప్ సన్, వినీత్, శాండీ మాస్టర్, హరీష్ ఉత్తమన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మలయాళంలో రూపొందుతున్న ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. తాజాగా విడుదలైన 'కథనార్' ట్రైలర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. విజువల్స్, సెట్టింగ్స్, పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ట్రైలర్‌లో అనుష్క కనిపించిన తీరు, ఆమె పాత్రలో ఉన్న గంభీరత, మిస్టరీ ఎలిమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ప్రత్యేకంగా చెప్పాలంటే, ఈ సినిమాలో ఫాంటసీ, హారర్, థ్రిల్లర్ అంశాలను మేళవించి రూపొందించినట్లు ట్రైలర్ ద్వారా స్పష్టమవుతోంది. హాలీవుడ్ స్థాయి విజువల్ ఎఫెక్ట్స్‌తో ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు మేకర్స్ చెబుతున్నారు. దీంతో ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు మరింత పెరిగాయి. 'కథనార్'తో అనుష్క మళ్లీ బలంగా కంబ్యాక్ ఇవ్వాలని అభిమానులు కోరుకుంటున్నారు.

# రామాయణ టీజర్ 2న విడుదల




బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ ప్రధాన పాత్రలో ప్రముఖ దర్శకుడు నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న పౌరాణిక చిత్రం 'రామాయణ'. దాదాపు రూ.3000 కోట్ల బ్జడెట్‌తో రాబోతున్న ఈ చిత్రం దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ఈ సినిమా టీజర్‌కు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ క్లియరెన్స్ ఇచ్చింది. ఈ చిత్రం నుంచి 'రామ' పేరుతో రాబోతున్న ఈ టీజర్ విడుదలకు ముందు సెన్సార్ బోర్డు నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో ఏప్రిల్ 2న టీజర్ విడుదల చేయడానికి మార్గం సుగమమైంది. దీనితో పాటు ఈ టీజర్ నిడివికి సంబంధించిన వివరాలు కూడా వెల్లడయ్యాయి. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం, 'రామ' టీజర్ రన్‌టైమ్ 2 నిమిషాల 38 సెకన్లుగా ఉంది. ఈ టీజర్‌కు సెన్సార్ బోర్డు యూనివర్సల్ రేటింగ్ ఇచ్చింది, దీంతో ఈ టీజర్‌ను అన్ని వయసుల వారు థియేటర్‌లలో వీక్షించవచ్చు. ఇప్పటివరకు చిత్రబృందం కేవలం టైటిల్ వీడియోతో పాటు 3 నిమిషాల 3 సెకన్ల నిడివి గల 'రామాయణ: ది ఇంట్రడక్షన్' అనే క్లిప్‌ను మాత్రమే పంచుకుంది. భారీ వీఎఫ్ఎక్స్ హంగులతో కూడిన ఆ వీడియోలో శ్రీరాముడిగా రణబీర్ కపూర్, రావణుడిగా కన్నడ స్టార్ యష్ లుక్‌లకు సంబంధించిన ఫస్ట్ లుక్‌లను చూపించారు.అయితే ఇప్పుడు రాబోతున్న టీజర్ ఎలా ఉండబోతుందని అందరూ ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. ఇక ఈ దృశ్యకావ్యం 2026 నవంబర్‌లో దీపావళి కానుకగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది

## విమర్శలను పట్టించుకోవడం మానేశా

### నిర్మాత కొణిదెల నీహారిక

తాను ఏం చేసినా కొందరు విమర్శిస్తూనే ఉన్నారని, అందుకే అలాంటివారిని పట్టించుకోవడం మానేసినట్లు నిర్మాత నిహారిక చెప్పారు. ఆమె సొంత బ్యానర్‌పై వస్తోన్న చిత్రం 'రాకాస' సంగీత్ శోభన్, నయన్ సారిక ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాకు మానస శర్మ దర్శకురాలు. ఈ మూవీ ఏప్రిల్ 3న విడుదల కానుంది. ఈ సందర్భంగా టీమ్ కమిటీ కుర్రోళ్ళు తో 11 మంది కొత్త వాళ్లను పరిచయం చేశాను. అప్పుడు చాలామంది కామెంట్స్ చేశారు. ఎందుకు చేస్తున్నావు ఇదంతా.. తెలిసిన వాళ్లతో సినిమాలు చేయచ్చు కదా అన్నాంన్నారు. నేనేం చేసినా మాటలు అనేవాళ్లు అంటూనే ఉన్నారు. అందుకే నేను చేయాలనుకున్నది చేస్తూనే ఉంటాను. నిర్మాతగా ప్రతి సినిమా నుంచి నేర్చుకుంటూనే ఉన్నాను. కొణిదెల కుటుంబం నాకు ఎంత ముఖ్యమో నా బ్యానర్ పింక్ ఎలిఫెంట్ ఫ్యామిలీ కూడా అంతే ముఖ్యం అని నిహారిక అన్నారు.

# యూట్యూబ్‌లో దురంధర్-2

## ఫిర్యాదుతో తొలగించిన నిర్వాహకులు

బాలీవుడ్ నటుడు రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో, ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన భారీ యాక్షన్ స్పై థ్రిల్లర్ చిత్రం 'ధురంధర్ 2' పైరసీ ఉచ్చులో చిక్కుకుంది. బాక్సాఫీస్ వద్ద రికార్డు వసూళ్లతో దూసుకుపోతున్న ఈ చిత్రం.. యూట్యూబ్‌లో లీక్ కావడం కలకలం రేపుతుంది. ప్రస్తుతం థియేటర్లలో విజయవంతంగా నడుస్తున్న ఈ సినిమా పూర్తి నిడివి గల పైరేటెడ్ వెర్షన్‌ను కొందరు గుర్తుతెలియని వ్యక్తులు యూట్యూబ్‌లో అక్రమంగా అప్‌లోడ్ చేశారు. దీంతో మొబైల్ ద్వారా రికార్డ్ చేసిన దాదాపు 4 గంటల నిడివి గల ఈ వీడియోను అప్పటికే వేలాది మంది నెటిజన్లు వీక్షించారు. అయితే ఈ పైరసీ అప్‌లోడ్‌ను గమనించిన అభిమానులు వెంటనే సోషల్ మీడియా వేదికగా దర్శకుడు ఆదిత్య ధర్‌ను ట్యాగ్ చేస్తూ అలర్ట్ చేశారు. ఇక అభిమానుల నుంచి వచ్చిన సమాచారంతో చిత్రబృందం తక్షణమే రంగంలోకి దిగి, యూట్యూబ్ యాజమాన్యానికి ఫిర్యాదు చేయగా.. ఆ పైరేటెడ్ లింక్‌ను విజయవంతంగా డిలీట్ చేసింది యూట్యూబ్. మరోవైపు ఈ పైరసీ అడ్డంకులు వలన సినిమా బాక్సాఫీస్ వద్ద మాత్రం జోరు తగ్గలేదు. కేవలం రెండు వారాల్లోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 1400 కోట్ల మైలురాయికి చేరువలో ఉంది. ఇప్పటికే నార్త్ అమెరికాలో అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ చిత్రంగా నిలిచి 'బాహుబలి 2' రికార్డులను సైతం అధిగమించింది. రణవీర్ సింగ్‌తో పాటు సంజయ్ దత్, ఆర్ మాధవన్, అర్జున్ రాంపాల్ వంటి భారీ తాం




# ఓటిటిలోకి రాధిక తాయ్ కిళవి మూవీ



సీనియర్ నటి రాధికా శరత్‌కుమార్ ప్రధాన పాత్రలో నటించి, సంచలన విజయం సాధించిన తమిళ చిత్రం 'తాయ్ కిళవి'. ఈ చిత్రం తాజాగా డిజిటల్ ప్రియులను అలరించేందుకు సిద్ధమైంది. కేవలం రూ.9 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిన్న సినిమా బాక్సాఫీస్ వద్ద ఏకంగా రూ.75 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఇప్పుడు ఈ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ డేట్ ఖరారైంది. ఏప్రిల్ 10 నుంచి ఈ చిత్రం 'జియో హాట్‌స్టార్' తో పాటు సింప్లీ సౌత్ అనే ఓటీటీలో ఒకేసారి స్ట్రీమింగ్ కాబోతున్నాయి. తమిళంతో పాటు తెలుగులోనూ ఈ చిత్రం డిజిటల్ ప్రేక్షకులకు అందుబాటులోకి రాబోతుంది. శివకుమార్ మురుగేశన్ దర్శకత్వం వహించిన ఈ కామెడీ డ్రామాను ప్రముఖ తమిళ హీరో శివకార్తికేయన్ తన సొంత నిర్మాణ సంస్థ 'శివకార్తికేయన్ ప్రొడక్షన్స్' పతాకంపై నిర్మించారు. 63 ఏళ్ల వయసులో రాధిక దాదాపు 5 గంటల పాటు ప్రోస్థటిక్ మేకప్ వేసుకుని మరీ పవునుత్తాయి అనే వృద్ధురాలి పాత్రలో అద్భుతమైన నటనను కనబరిచారు. ఈ సినిమా కథవిషయానికి వస్తే.. పల్లెటూరి నేపథ్యంలో సాగే ఈ కథలో పవునుత్తాయి (రాధికా శరత్‌కుమార్) ఒక కఠినమైన వడ్డీ వ్యాపారి. అయితే ఊహించని విధంగా ఆమె పక్షవాతానికి గురై మంచాన పడుతుంది. ఆమె వద్ద 160 తులాల బంగారం ఉందనే వార్త తెలుసుకున్న ఆమె ముగ్గురు కొడుకులు వేర్వేరు ప్రాంతాల నుంచి హుటాహుటిన ఊరికి చేరుకుంటారు. ఆ బంగారాన్ని దక్కించుకోవడానికి వారు చేసిన ప్రయత్నాలు, వాటి వల్ల వచ్చే కామెడీ మరియు ఎమోషన్స్‌తో ఈ సినిమా సాగుతుంది.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656